సంపుటం 11 సంచిక 326

స్థాపితం 1925 రిజిస్టరు నంబరు 45

గోలకొండపత్రిక

9—12—1958 హైదరాబాద్ మంగళవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

100965

అనవసరంగా అలారం గొలుసులాగితే ఖైదుశిక్ష

న్యూఢిల్లీ, డిసెం 8

అనవసరంగా రైళ్లలోని అలారం గొలుసును లాగితే ప్రస్తుతం విధించే రు 50 జరిమానాను రు. 250కి పెంచుతూ లేదా మూడు నెలల శిక్షకు నేరస్థుని పాత్రుడిచేస్తూ [లేదా శిక్ష, జరిమానాకూడా] భారత రైల్వేల చట్టానికి ఒక సవరణను నేడు లోకసభలో రైల్వేలమంత్రి శ్రీ జగజీవనరాం ప్రతిపాదించారు. టికెట్లు లేకుండా ప్రయాణంచేసినా రైసెన్సు లేకుండా రైళ్లలో వ్యాపార అమ్మకాలు సాగించినా, రైల్వే ఉద్యోగులపై దౌర్జన్యం జరిపినా శీఘ్ర శిక్షలకు యీ సవరణలో అవకాశం కల్పించబడింది.

నల్గొండజిల్లాలోచిన్న మొత్తాలపొదుపుఉద్యమం

నల్గొండ, డిసెం 8

నల్గొండ జిల్లాలో 5 లక్షల 61 వేలు చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం ద్వారా సేకరింపబడిందనీ హెచ్చు మొత్తాన్ని విరాళంగా ఇచ్చిన వారి చిత్రపటంతో జీవిత చరిత్ర ప్రచురింపబడుతుందనీ జిల్లా సహాయోగకరణ సమావేశంలో జిల్లా కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ తెలియజేశారు. 1959 జనవరి 16 నుండి 31 వరకు చిన్న మొత్తాల పొదుపు ఉద్యమపక్షం జరుపాలని నిర్ణయించబడింది తాలూకాల్లో సలహాసంఘాలు ఏర్పరచవలసిందిగా ఆయన తహసిల్దార్లను కోరారు.

జకార్తాలో రాష్ట్రపతి డా. రాజేంద్రప్రసాద్‌కు సముజ్వలస్వాగతం

ఉద్యోగ విద్యారంగాల్లో రాష్ట్రేతరాంధ్రుల కడగండ్లు

కేంద్ర ప్రభుత్వం శ్రద్ధగైకొని పరిష్కారానికై ఆయాప్రభుత్వాల నాదేశించాలని అభ్యర్థన

హైదరాబాద్, డిసెం 8

"రాష్ట్రేతరాంధ్రులు ఎక్కడెక్కడ ఉన్నారో అక్కడ తెలుగు భాషా సంస్కృతులను అభివృద్ధిపరచడానికి ఆరాష్ట్రప్రభుత్వాలు సౌకర్యాలు కల్పించాలి. ప్రవాసాంధ్రులంతా తాము సంఘటితమై సమైక్యతతో మైనార్టీహక్కులను సాధించుకోవాలి" అని మధ్యప్రదేశ్ మాజీ గవర్నర్ డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్య నిన్న నాలుగవ రాష్ట్రేతరాంధ్ర మహాసభను ప్రారంభిస్తూ కోరారు.

పల్లాకిమిడి వాస్తవ్యులు డా॥ పి. వైకుంఠం ఈసభకు అధ్యక్షత వహించారు. బస్తర్, శిరువంచ, పల్లాకిమిడి బళ్ళారి, కోసూరు, వేపనపల్లి,కుప్పం ప్రాంతాలతోను, పశ్చిమ బెంగాల్‌లోనూ నివసించే ఆంధ్రుల ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

డా॥ వైకుంఠం తన అధ్యక్షోపన్యాసములో ఒరిస్సాలోని ఆంధ్రులను అక్కడి బాయకులు అణచివేస్తున్నారనీ తెలుగు భాషాన్ని తొలగించడానికే అక్కడ ప్రయత్నాలు సాగుతున్నాయనీ ప్రభుత్వాన్ని చూసి భయంలేకపోతే ఒరిస్సామంది ఇంకా ఎక్కువమంది ప్రతినిధులు రావలసి ఉండనీ అన్నారు. పల్లాకిమిడిలో ఒరియావారిని కావాలని ఎక్కువగా దింపి జనాభాతేక్కలు మారుస్తున్నారనీ పల్లాకిమిడిని ఆంధ్రప్రదేశ్‌లో కలుపాలనీ డా॥ వైకుంఠం కోరారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ కూడా కేంద్ర హోంమంత్రి శ్రీ పంత్ పట్టుదల లేకుంటే ఏర్పడేదికాదన్నారు. ఫజల్ అలీ కమిషన్ వివాదప్రాంతాలభాషా విషయాన్ని తేల్చడానికి రకరకాల కాలూకా-ఫిర్కా-జిల్లా యూనిట్లను గ్రహించకుండా ఒకేతరహాగా అనుసరిస్తే బాగుండేదనీ రాష్ట్రేతరాంధ్రులు చట్టబద్ధంగా ఉద్యమంనడిపితే తప్పకుండా ఆంధ్రప్రదేశ్ ప్రజలమద్దతు లభించగలదనీ శ్రీ కాళేశ్వరరావు పేర్కొన్నారు.

విద్యారంగంలోను ఉద్యోగ రంగంలోను రాష్ట్రేతరాంధ్రులు చాలా నష్టపోతున్నారనీ, కోలారు ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌లో కలుపాలనీ శ్రీ కడప కోటిరెడ్డి [ఎం-ఎల్-ఎ] ప్రసంగిస్తూ చెప్పారు. మద్రాసులో 5 లక్షలఆంధ్రులుంటే వారిపిల్లలకోసం తెలుగులోధిం చే పాఠశాలలే లేవు. అక్కడ జిల్లాలలో యింకా తెలుగు భాష వాడకములో ఉందంటే మగవారికన్న ఆడవారి మూలంగానేననీ సరిహద్దుల్లోని తెలుగు ప్రాంతాల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయాలనీ శ్రీ కోటిరెడ్డి అన్నారు.

రాష్ట్రేతరాంధ్ర మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ రావర్తి ఆత్మారామం ఇతర రాష్ట్రాల్లోని ఆంధ్రులమ విద్యా ఉద్యోగరంగాల్లో అక్కడి ప్రభుత్వాలు సరిగా గమనించడం లేదన్నారు పశ్చిమ బెంగాల్, ఒరిస్సా వంటి రాష్ట్రాల్లో మాధ్యమిక పాఠశాలలందు తెలుగును బోధనా భాషగా ఉంచడానికే రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించలేదంటూ ఆయన ఖరగ్‌పూర్ ఆంధ్ర హైస్కూలు, ఖుర్దా రోడ్ రైల్వే హైస్కూళ్లను పేర్కొన్నారు ఈ ఆంధ్రులకు ఏవైనా సౌకర్యాలు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం జరపాలని ఆయన కోరారు.

సేలం జిల్లా ఆంధ్ర సరిహద్దు కమిటీ కార్యదర్శి శ్రీ కె. ఎన్. కోదండరామయ్య హోసూరును మద్రాసు రాష్ట్రంలో ఉంచనేరాదన్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ సి. పి. సారథి స్వాగతోపన్యాసమిచ్చారు ఆయన సతీమణి కృతజ్ఞతలర్పించారు.

మొత్తం జిల్లానో రాష్ట్రాన్నో యూనిట్‌గా కాకుండా ఒక నిర్ణీత ప్రాంతాన్ని యూనిట్‌గా తీసుకొని తగిన కాతం ఉన్నట్లయితే మైనార్టీ ప్రజల పిల్లలకోసం వారి భాషలో పాఠశాలలు తెరువడానికి ఆదేశాలిస్తూ కేంద్ర విద్యాశాఖ అన్ని రాష్ట్రాలకు వ్రాయాలని అభ్యర్థిస్తూ నాగ్పూర్ రాష్ట్రేతరాంధ్ర మహాసభ తీర్మానించింది' పశ్చిమ బెంగాల్, ఒరిస్సా మధ్యప్రదేశ్‌ల్లో ఆంధ్రులు ఎక్కువగా ఉన్నందున మాధ్యమిక స్థాయిలో తెలుగును బోధనాభాషగా అంగీకరింపదేయాలనికూడా తీర్మానించబడింది

మద్రాసు, మైసూరు, ఒరిస్సా రాష్ట్రాల్లో తెలుగును రెండవ ప్రాంతీయ భాషగా ప్రకటించాలనీ బర్మా మలయాల్లోని ఆంధ్రులకుసౌకర్యాలు కల్పించాలనీ, రాష్ట్రేతరాంధ్రుల నిరుద్యోగ సమస్యపట్ల శ్రద్ధ వహించాలనీ కేంద్రాన్ని యీ మహాసభ కోరింది. (ఎ. ఎన్. ఎస్)

ఎస్టేట్‌ల రద్దు బిల్లుకు శాసన మండలి ఆమోదం

హైదరాబాద్, డిసెం 8

నేటి ఉదయం సమావేశమైన ఆంధ్రప్రదేశ్ శాసనమండలి మద్రాసు ఎస్టేట్స్ (రద్దు మరియు రైత్వారీగా మార్పిడి- ఆంధ్రప్రదేశ్ ద్వితీయ సవరణ బిల్లు 1958 ను ఆమోదించినది. శాసన సభ లోగడనే యీ బిల్లును ఆమోదించినది.

రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు యీ బిల్లును ప్రతిపాదిస్తూ దర్శిలా ఇనాంలను ప్రధాన ఎస్టేట్‌లలో భాగంగా నిర్వహించాలని భావించ బడిందనీ, అందువలన యీ సవరణ అవసరమైనదనీ అన్నారు.

నోటిఫికేషన్ ప్రభావం 50 గ్రామాలపై పడిందని మంత్రి వెల్లడించారు.

ఎస్టేట్‌లు రైత్వారీలుగా మారితే 1949 నుండే భూమి శిస్తుబకాయిల్ని చెల్లించకుండా కౌలుదార్లకు రక్షణయిస్తూ ఒక క్లాజును చేర్చాలని శ్రీ కొల్లా వెంకయ్య (కమ్యూనిస్టు) కోరారు శ్రీ టి. రాఘవదాస్ కూడ ప్రసంగించారు.

అద్దె కంట్రోలు బిల్లు పరిశీలనకు వచ్చినప్పుడు యీ అంశాన్ని పరిశీలించ వచ్చునని రెవిన్యూమంత్రి అన్నారు.

వెంటనే బిల్లు ఆమోదించ బడింది- శాసన మండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి- సుబ్బరాజు అధ్యక్షత వహించారు.

మీరు సోదరతుల్యులని ప్రెసిడెంట్ సుకర్నో అభివాదనం

ప్రాచీనబంధాలను పునర్నవం చేయడానికి యాత్రికునిగ వచ్చానని డా॥ప్రసాద్

జకార్తా, డిసెంబర్ 8

భారత రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ యీవేళ ఇండోనీషియా రాజధానీ నగరం జకార్తా చేరుకున్నారు ఆయన ఇండోనీషియాలో 12 దినాలు పర్యటిస్తారు. సరిగా భారత కాలమానం 10-15 లకు డా॥ప్రసాద్ ప్రయాణంచేసిన "రాజహంస" విమానం జకార్తా చేరగానే గౌరవార్థం 21 సార్లు శతఘ్నులు పేలాయి. ప్రెసిడెంట్ సుకర్నో ఆయనకు హార్దిక స్వాగతం ఇచ్చారు.

ఇండోనీషియా సంప్రదాయాన్ని అనుసరించి రాష్ట్రపతి డా॥ప్రసాద్‌కు ఎర్రటి దుస్తులు ధరించిన బాలికలు జ్వాలరేకుని తయారుచేయబడిన కత్తులు ధరించిన యువకులు స్వాగతమిచ్చి పుష్పమాలలతో ఆయన గళాన్ని నింపారు. ఎర్రటి తివాసీ మీదుగా నడిచి వచ్చి డా॥ ప్రసాద్ ప్రెసిడెంటు సుకర్నోతో కరచాలనం చేశారు.

విమానాశ్రయంలో ప్రసంగిస్తూ డా॥ ప్రసాద్ ఇండియా - ఇండోనీషియాల పురాతన సంబంధాలను ప్రస్తావించారు. ఆయన హిందీ, ఇంగ్లీషు భాషలలో మాట్లాడారు.

మీ ప్రాచీనులకు మా దేశస్థులు తెలుసు. కాని యీమధ్య కొన్ని దురదృష్టకర చారిత్రక సంఘటనలవల్ల ఇరు దేశాలూ విడిపోయాయి ఈవాడుమళ్లీ మనం స్వతంత్రులం కాబట్టి పాతబంధాలను పునర్నవీకరించుకుదాం. మనల్ని సరిగా అవగాహనచేసుకోడానికి నేనిప్పుడొక యాత్రికునిగావచ్చాను" అని డా॥ ప్రసాద్ అన్నారు.

ప్రెసిడెంట్ సుకర్నో స్వాగతోపన్యాసమిస్తూ డా॥ రాజేంద్రప్రసాద్ ఒక ప్రముఖఅతిథిమాత్రమే కాక సోదరతుల్యుడని ఉద్గరించారు. జకార్తాప్రధులలోహర్ష ధ్వానాలమధ్య డా॥ప్రసాద్ ప్రెసిడెంట్ సుకర్నోతో కలిసి రాజప్రాసాదానికి వెళ్ళారు. నేడాయన ప్రభుత్వ విందులో పాల్గొన్నారు.

ఇండోనీషియాలో దాదాపు20వేల మంది భారతీయులు నివసిస్తున్నారు.

"బలూచి గాంధికి" 14 సంవత్సరాల కఠిన శిక్ష

కరాచీ, డిసెం 8

క్వెట్టాలోని ప్రత్యేక సైనిక న్యాయస్థానంయీవేళ "బెలూచి గాంధి" ఖాన్ అబ్దుల్ సమద్ ఖాన్‌కు 14 సంవత్సరాల కఠిన శిక్ష విధించింది. విడుదలతర్వాత కాన్సెట్టి దేశద్రోహకార్యక్రమాల్లోనూ పాల్గొనని లిఖితపూర్వక క్షమాపణ ఇస్తే ఆతని శిక్ష మూడు సంవత్సరాలకు తగ్గిస్తారట.

ఇండోనీషియాకు రాష్ట్రపతి ప్రయాణం

కౌలాలంపూర్, డిసెం 8

భారతాధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాద్ రెండు రోజుల మలయా పర్యటనను పూర్తిచేసుకొని ఇండోనీషియాకు బయలు దేరారు

చార్మినార్ పట్ల కేంద్రం అశ్రద్ధ

మేయర్ శ్రీకృష్ణస్వామిముదిరాజ్ ఆక్షేపణ

హైదరాబాద్, డిసెం 8

హైదరాబాదు నగర చరిత్రకు మూలాధారమై గర్వకారణమైన ప్రఖ్యాత శిల్పఖండం చార్మినార్‌పట్ల ఏమీ శ్రద్ధతీసుకోకపోవడంవల్ల అది చాల శిథిలమౌతున్నదని మేయర్ శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ నేడు ఆక్షేపణ తెలిపారు.

చార్మినార్‌ను జాతీయ చారిత్రక శిల్పాలక్రింద కేంద్రం స్వాధీనం చేసుకున్న తర్వాత దాని నిర్వహణకు శ్రద్ధగైకొనబడడంలేదనీ దాని మీదికి ఇష్టం వచ్చినట్లు ప్రతివారినీ ఎక్కనిస్తున్నారనీ సోమరులకు అది నిలయమైపోయిందనీ చూడవచ్చిన వారెవరో దానిమీదగల గడియారాలను రెడగొట్టారనీ మేయర్ శ్రీ ముదిరాజ్ తన ప్రకటనలో అన్నారు.

వర్షపు నీళ్ళకు చార్మినార్ దక్షిణ భాగం శిథిలమౌతున్నదని కూడా ఆయన తెలిపారు.

దీని నిర్వహణపట్ల శ్రద్ధవహిస్తూ తక్షణమే మరమ్మతులు చేయించి ప్రేక్షకులను క్రమపరచడానికి ఒక పరిశీలకుని ఏర్పాటు చేయాలని ఆయన కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖను కోరారు.

400 అడుగుల ఎత్తునగల నాలుగు గోపురాలతో గోల్కొండ సుల్తాన్ కులీకుతుబ్ చార్మినార్‌ను 5 శతాబ్దాలక్రితం నిర్మించాడు.

చార్టర్డ్ అకౌంటెంట్ల కోర్సు ఫీజులు, శిక్షణ

మార్పుల్ని సూచించేందుకు కేంద్రంచే త్వరలో కమిటీ నియామకం

న్యూఢిల్లీ, డిసెం 8

చార్టర్డ్ అకౌంటెంట్ల కోర్సు, ఫీజులు, శిక్షణ మున్నగు వ్యవహారాలను గురించి పరిశీలించి తగు మార్పులు తెచ్చేందుకు ప్రభుత్వం ఒక కమిటీని నియమించగలదని నేడు రాజ్యసభలో చార్టర్డ్ అకౌంటెంట్సు చట్టం సవరణపై జరిగిన చర్చ సందర్భంగా పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ప్రకటించారు.

ఈ బిల్లు ఉభయసభల్లో ఆమోదింపబడిన తర్వాత చార్టర్డ్ అకౌంటెంట్ల ప్రతినిధులు, కొందరు ఎం. పి. లతో ప్రభుత్వం కమిటీని నియమించి దాని సిఫార్సులు ఆధారంగా చర్యలు తీసుకుంటుందని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి అన్నారు చెడ్డ తరహా వ్యాపారాన్ని బయటపెట్టకపోతే తప్పు చార్టర్డ్ అకౌంటెంట్లది కాజాలదనీ యీ రంగంలో అనుభవశాలులైన వారు తమ క్రింద జూనియర్లకు ఎక్కువ అవకాశం కల్పించాలనీ కూడా ఆయన సూచించారు.

ఈ యేడు వరిపంట ప్రోత్సాహకరంగా ఉంది

తెలంగాణాలో ధాన్యాల ధరలు తగ్గుముఖంపట్టాయని శ్రీ పి. తిమ్మారెడ్డి

హైదరాబాదు, డిసెంబరు 8

ఈ యేడాది ఆహారధాన్యాలు ముఖ్యంగా వరిపంట చాల ప్రోత్సాహకరంగా ఉందనీ హైదరాబాద్, వరంగల్, నిజామాబాదు మున్నగు తెలంగాణ మార్కెట్లలో కొత్తపంట బియ్యం ప్రవేశంవల్ల ధరలు తగ్గుతున్నాయనీ ఆంధ్రలోకూడా ధరలు తగ్గగలవనీ యీవేళ రాష్ట్రశాసన మండలిలో వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి 1952 జూన్‌నుండి ధాన్యాల ధరల పరిస్థితిని సమీక్షిస్తూ చెప్పారు.

ఇటువంటి ప్రకటనవే ఆయన రాష్ట్రశాసనసభలో గత శనివారం నాడు కూడా చేశారు.

ఈయేడాది జులైలో బియ్యపు అహారమండలాన్ని కేంద్రం ఏర్పరచడం, తర్వాత ఉభయ గోదావరులు, గుంటూరు కృష్ణాజిల్లాల్లో ధాన్యాన్ని కేంద్రం ఏమాత్రం గిట్టుబాటుకాని ధరలకు సేకరించడం, సిమ్మట 1200 బియ్యం మిల్లులను మిల్లర్లు మూసివేయడం ఆయన తనప్రసంగంలో ప్రస్తావించి ఆంధ్రలో వ్యవసాయ ఖర్చు ఇతర ప్రాంతాలకన్న హెచ్చుఅన్నారు. తర్వాత ముఖ్యమంత్రి హోదాలో పై మిల్లర్లు తిరిగి మిల్లుల్ని తెరవడం, సేకరణ ధరలు వ్యవసాయదారులకు నష్టకారిగా ఉండకుండా చూడాలని కేంద్రాన్ని శాముఅభ్యర్థించడంమేలురకం బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు మిల్లర్లు ఎగుమతి చేయడానికి అనుమతించాలని కోరడం మున్నగు విషయాలన్నీ ఆయన చెప్పారు.

ఈ ప్రకటనపై తరువాత చర్చ జరుగుతుంది.

రెవిన్యూమంత్రి శ్రీ కళావెంకటావుకూడా నేడు శాసనమండలిలో వరద నష్టాలను గురించి ప్రకటనచేస్తూ మొత్తం నష్టం 2 85 కోట్లు అని చెప్పారు. ప్రభుత్వం యీవరకే 5లక్షలు వరద బాధితుల పునరావాసానికి 25 లక్షలు మరమ్మతులకు మంజూరు చేసిందనీ ఇందులకై మొత్తం 1.17కోట్లు ఖర్చు చేయాల్సిరాగలదనీ శ్రీ వెంకటావు వివరించారు. ఇతర సహాయకార్యక్రమాల్ని కూడా ఆయన పేర్కొన్నారు.

అసెంబ్లీచే మూడు బిల్లుల ఆమోదం

నేడు రాష్ట్రశాసనసభలో కాంతీకుల ప్రయోజనాల [విభజన] మద్రాసు సప్లిమెంటరీ [ఆంధ్రప్రదేశ్ విస్తరణ] బిల్లు, భారతీయ నిధి నిక్షేపాల [ఆంధ్రప్రదేశ్ విస్తరణ సవరణ] బిల్లు, పశువుల చట్టాల్లోఘన [ఆంధ్రప్రదేశ్ విస్తరణ సవరణ] బిల్లులు—మొత్తం మూడు—ఆమోదింపబడ్డాయి.

భారీ గ్రామపరిశ్రమలబోర్డు నిర్మాణాన్ని గురించిన బిల్లుపై నేడు చర్చ ముగియకుండానే అసెంబ్లీ వాయిదా పడింది.

నేడామోదింపబడిన బిల్లులన్నీ రెవిన్యూమంత్రి శ్రీ కళావెంకటావు ప్రతిపాదించినవే ఆంధ్రప్రాంతంలోని బిల్లును తెలంగాణాకి విస్తరింపజేస్తూ కాంతీకుల ప్రయోజనాల సవరణ బిల్లు మూడు పరిశీలనలూ ఎక్కువ చర్చ లేకుండానే ముగిశాయి. నిధి నిక్షేపాలు లభించినప్పుడు కలెక్టరుకు తెలియజేయాలన్న అంశం ఆంధ్ర ప్రాంతంలో అమల్లోలేదు. ఈ లోటును తొలగించేందుకు ప్రతిపాదింపబడిన రెండో బిల్లుకూడా ఎక్కువ చర్చ లేకుండానే ఆమోదింపబడింది. జంటనగరాల పోలీసు చట్టంలో ఖుదేల దొడ్ల ఏర్పాటును గురించి ఉన్నందున ఉభయనగరాలను యీ చట్టం పరిధి నుండి తొలగిస్తూ తేబడిన యీ బిల్లు కూడా త్వరగానే ఆమోదింపబడింది.

బందెలదొడ్డి సంఖ్యాన్ని అధికము చేయాలని శ్రీ కె. కోటిరెడ్డి [కాం] సూచించగా బందెలదొడ్లను పంచాయతుల నిర్వహణకు అప్పగించే విషయం ఆలోచించినప్పుడు యీ సంఖ్యల హెచ్చింపును గూర్చి కూడా పరిశీలిస్తామని శ్రీ వెంకటావు జవాబిచ్చారు.

స్వల్ప పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావు ఖాదీ గ్రామ పరిశ్రమల అడ్డినెన్స్‌స్థానే బిల్లును, నేడు ప్రతిపాదిస్తూ రాష్ట్రంలోకుటీరగ్రామ పరిశ్రమల సాధన సంపత్తులు వాటి అభివృద్ధి సావకాశాల పరిశీలనకుఆలిండియా భద్రత గ్రామ పరిశ్రమల కమిషన్ గ్రాంట్లు వినియోగంచేసుకోడానికి వీలుగా అసెంబ్లీ సమావేశం కాకుండాఉన్న సమయంలో అడ్డినెన్స్ జారీ అయిందని తెలిపారు.

అడ్డినెన్స్ ఆధారంగా ఏర్పడిన బోర్డు ప్రథమ సమావేశం నవంబరు 27 న జరిగింది.

బోర్డు సభ్యులను నైష్పత్తికప్రాధాన్యంతో నియమించాలనీ యీ బిల్లు లేకమునుపే వారిని నియమించడము మంచిది కాదనీ శ్రీ ఎల్లమందా రెడ్డి (కాం) అన్నారు. బోర్డు ఉపాధ్యక్షుని ప్రభుత్వంనియమించడం ప్రజాస్వామ్య విరుద్ధమనికూడా ఆయనన్నారు. శ్రీ బి.వి. శివయ్య, శ్రీ ఎల్. లక్ష్మీదాస్ [కాం] బిల్లునుబలపరిచారు.

భాషాప్రాతిపదికపై రాష్ట్రాల పునర్నిర్మాణం

నష్టకారిగాఉన్నదని ఎర్నాకులం సిటిజన్స్ కన్వెన్షన్

ఎర్నాకులమ్, డిసెం 8

భాషాప్రాతిపదికపై రాష్ట్రాల పునర్నిర్మాణం జరుగడంవల్ల దేనిరాజకీయసంఘటితత్వానికి దోహనకారిగా లేదని సాంఘిక ఆర్థిక సాంస్కృతిక ప్రగతికి గూడ భంగం కల్గిస్తున్నదని ఇక్కడ పౌరసదస్సు అభిప్రాయాన్ని వ్యక్తీకరించినది

ఇందు మద్రాస్ మైసూర్ ఆంధ్ర కేరళలకలవి ఒకే దక్షిణ రాష్ట్రంగా రూపొందించాలని ఒక తీర్మానం చేయబడినది.

.....

ఉద్రూహాలు నిధికై రాష్ట్ర ప్రభుత్వం రు. 4500 మంజూరుచేసింది.

దీనితో యీనిధి యిప్పటికి రు. 60249 అయింది.

మంత్రుల ముక్తసరి సమాధానాలు

శాసనసభలో సంజీవయ్య, సుందరయ్యల వాగ్వివాదం

హైదరాబాద్, డిసెం 8

మంత్రులు సమాచారాన్ని అందజేస్తున్నతీరుపై నేటిశాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్యకూ ప్రతి పక్ష నాయకుడు శ్రీ సుందరయ్యకూ వాగ్వివాదము జరిగింది.

అల్విన్ మెటల్ వర్క్స్ మేనేజిమెంటును స్వీకరించే విషయమై ఏదయినా నిర్ణయం గైకొనబడిందా అనే ప్రశ్నకు ముఖ్యమంత్రి తరపున శ్రీ సంజీవయ్య ముక్తసరి సమాధానము చెప్పినందుకు శ్రీ సుందరయ్య ఆక్షేపణ తెలిపారు-

ప్రశ్నకు జవాబిస్తూ అవును, లేదు అని మాత్రం మంత్రి చెప్పి ఊరుకోవడము పార్లమెంటరీ సంప్రదాయము కాదని శ్రీ సుందరయ్య అన్నారు సభ హోదాకు తగినవిధంగా మంత్రి సమాచారాన్నివ్వాలి. ప్రశ్నకు సరి అయిన సమాధానంయివ్వని మంత్రి వైఖరికి ఆక్షేపణ తెలియజేస్తున్నానని శ్రీ సుందరయ్య అన్నారు.

శ్రీ సుందరయ్యమాటలకు కాస్తూ ఆక్షేపణను తెలియజేస్తున్నట్లు శ్రీ సంజీవయ్య అన్నారు

స్పీకర్ శ్రీ కాళేశ్వర్ రావు జోక్యం కలిగించుకొని ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రులు సాధ్యమైనంత ఎక్కువ సమాచారాన్ని వ్యవధాన్నారు అది ప్రభుత్వానికీ మంచిదే: సభ్యులకూ ప్రజలకూ అలా తోడ్పడినవారవుతారు.

మంత్రులు ఫయిలును బాగా చూచుకొని తమదర్శగల సమాచారాన్నంతా యివ్వాలనీ, ఫయిలును చూడకుండా అవును, కాదు అని చెప్పడము విరమించాలనీ శ్రీ సుందరయ్య అన్నారు.

శ్రీ సంజీవయ్య ప్రతిపక్ష నాయకునిమాటలకు ఆక్షేపణ తెలియజేస్తూ అవి చాల తీవ్రమయిన ఆరోపణలన్నారు. ఫయిల్సులో అడిగిన ప్రశ్నకు జవాబు మాత్రమే ఉన్నదన్నారు.

స్పీకర్ మంత్రి వివరణతో సంతృప్తి చెంది తరువాతి ప్రశ్నకుదారితీశారు (ఎ-ఎన్-ఎస్)

జనవరిలో టిటో రాక

న్యూఢిల్లీ, డిసెం 8

యుగోస్లావ్ అధ్యక్షుడు మార్షల్ టిటో వారం రోజుల పర్యటనపై 1959 జనవరి మూడోవారంలో ఢిల్లీకి రానున్నట్లు అధికారికంగా తెలిసింది.

జెనీవా చర్చలు ఎలాగైనా ఫలిస్తాయని నెహ్రూ ఆశాభావం

పాకిస్తానులోసైనిక పాలనవల్ల ఉభయదేశాల సమస్యల పరిష్కారం మరింతకష్టమవుతున్నది

బ్రిటన్ అమెరికాలపట్ల మనవిధానం మారాలని లోకసభలో పలువురి అభ్యర్థన

న్యూఢిల్లీ, డిసెం 8

పాకిస్తాన్‌లో సైనిక శాసనం అమలు జరిపిన ఫలితంగా ఇండో-పాకిస్తాన్ సమస్యల పరిష్కారం మరికొంచెం కష్టమైందని నేడు లోకసభలో ప్రధాని నెహ్రూ విదేశాంగ వ్యవహారాలపై చర్చను ప్రారంభిస్తూ అన్నారు ప్రభుత్వ చర్యలను పరిశీలించే అవకాశాలను మార్షల్‌లా తొలగిస్తుందికాబట్టి ప్రతిదీకూడా అప్పటి పరిస్థితిలో మనస్తత్వాన్ని ఆధారపరచుకు తయారవుతుండడం వల్లను ఇండియాకు ఎదురునిలువడానికే పాకిస్తాన్‌కు సైనిక సహాయము అవసరమవుతుందని అక్కడి నాయకులంతా అభిప్రాయం పడుతున్నందువల్లను సమస్యల పరిష్కారం మరింత కష్టమవుతున్నదని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌తో యుద్ధం వస్తుందని తానుభావించడంలేదని తిరిగిపేర్కొంటూ ప్రధాని నెహ్రూ పాకిస్తాన్‌కు లభిస్తున్న సైనిక సహాయం దృష్ట్యా మనం జాగ్రత్తగా ఉండరాదన్నారు. బగ్దాద్ ఒడంబడిక, సీటో ఒప్పందం లాంటివి పూర్తిగా విఫలమై ఆయా రాజ్యాలకు భద్రతకు బదులు అశాంతిని తెచ్చిపెట్టాయని నెహ్రూపేర్కొన్నారు.

ఇటీవలి ప్రపంచ సంఘటనలను శ్రీ నెహ్రూ ప్రస్తావించి ఆఫ్రికాలో ప్రతి దేశమూ ప్రత్యేకంగా జీవించడంగా విశాల ఫెడరేషన్‌లు ఏర్పాటుకావడం మంచిదంటూ ఘానా-గినీ యూనియన్ ప్రతిపాదనపట్ల హర్షం వెల్లడించారు.

కలోనియల్ దేశాలకు స్వాతంత్ర్యాన్ని ప్రసాదించడంలో కొంత జాప్యత కనబడుతున్న వాతావరణంపట్ల విచారాన్ని వెల్లడించి నెహ్రూ ఇందువల్ల క్లిష్టతలు ఎక్కువవుతాయనీ కలోనియల్ రాజ్యాలు ఎప్పటికీ అలాగే ఉండగలవని ఎవ్వరూభావించజాలరనీ వాటికి స్వాతంత్ర్యం ప్రసాదించి వాటి సహకారాన్ని పొందడమే శరణ్యం అనీ ఉద్ఘాటించారు.

ప్రత్యక్షంగా కాకపోయినా నేడు నెహ్రూ బర్లిన్‌నగర సమస్యనుకూడా ప్రస్తావించి అనేక సంవత్సరాల తరువాత అది తిరిగి చర్చనీయాంశంగా మారిందనీ ఇది ప్రపంచ క్లిష్టసమస్యలలో ఒకటి అనీ అన్నారు.

జెనీవాలో సాగుతున్న రెండు సమావేశాలూ ఒకటి అణ్యస్త్రప్రయోగాల నిలుపుదలను గురించి మరోటి ఆకస్మికదాడుల నిరోధాన్ని గురించి—చాల తీరుబడి పద్ధతిలో సాగుతున్నాయనీకానివిఫలం అయ్యేతత్వంమాత్రం కనబడచేడడంలేదనీ యీచర్చలువిఫలమైతే ప్రపంచంఅంతటా నిరాశతాండవిస్తుంది కాబట్టి ఏదో రకమైన ఒప్పందాలు యీచర్చలవల్లఫలించవచ్చునని శ్రీ నెహ్రూ నేడాశాభావం వెల్లడించారు.

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ప్రస్తుతం సాగిస్తున్న మలయా, ఇండోనీషియా పర్యటనలను ప్రస్తావించి నెహ్రూ వ్యక్తిగత గౌరవం పెరగడమేకాక ఆయాదేశాలతో ఇండియా సంబంధాలు సన్నిహితం కాగలవనీ ఆశిస్తున్నాననీ, రాష్ట్రపతి జపాన్ పర్యటన అలాగే సత్ఫలితాన్నియిచ్చిందనీ అన్నారు.

సరిహద్దు దాడులు

ప్రశ్నోత్తరాల సమయంలో యీవేళ శ్రీ రామేశ్వర తంతియా ప్రశ్నకు జవాబిస్తూ పాకిస్తాన్‌లో సైనిక పాలన తరువాత సరిహద్దు దాడులు-వ్యతిక్రమణల సంఖ్య హెచ్చిందని ప్రధాని నెహ్రూ వెల్లడించారు. డిసెంబరు 6 వరకు జరిగిన దాడుల వివరాలు తాను త్వరలో ప్రకటిస్తానని కూడా ఆయనఅన్నారు ప్రధాన కీలక స్థానాల్లోనయినా మన దళాలు తగినన్ని ఉంచబడ్డాయన్నారు.

ఈ సరిహద్దు దాడులు చిన్నచిన్న పేలుళ్ల వంటివని ఆయన పేర్కొన్నారు.

విదేశ వ్యవహారాలపై చర్చ

ప్రధాని ప్రసంగానంతరం లోకసభలో విదేశ వ్యవహారాలను గురించి సాగిన చర్చలో పలువురు సభ్యులు ఇప్పటికీ పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం చేస్తున్నందుకు నిరసన తెలిపారు. పాకిస్తాన్‌కు ఆయుధాలు, ఇండియాకు డాలర్లు ఇస్తూ ప్రపంచంలో ప్రజాస్వామ్యానికే కంకణం కట్టుకున్నామనే అమెరికా స్వవిధానఖండన వంటి విధానాలను అమలు జరుపుతుండడంపట్ల ప్రొ॥ ఎన్. జి. రంగా ఆక్షేపణ తెలిపారు.

అమెరికా ఇనుమిక్కిలి పోత్సహించి శ్రద్ధాపోక్యం తీసుకోకుంటే పాకిస్తాన్‌లో సైనిక పాలన ఉండేది కాదని జోషీ అల్వా అన్నారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ డాంగే అంతర్జాతీయ వ్యవహారాల్లో బ్రిటన్, అమెరికాలపట్ల ఇండియా తన విధానాన్ని కొంత మార్చుకున్నట్లు కనిపించాలనీ అంటే స్నేహవిధానంనుండి వైదొలగాలని తన ఉద్దేశం కాదనీ అన్నారు. అమెరికా సహాయాన్ని స్వీకరించడంపట్ల హిందూ మహాసముద్ర ప్రాంతాలనిర్మాణానికి అమెరికా తలంపుపట్ల ఇండియా జాగ్రత్తగా ఉండాలనికూడా

తెలంగాణా రెవిన్యూ శిస్తు వసూలు

వరంగల్, డిసెం 8

శ్రీ మాదిరాజు రామకోటీశ్వర రావుగారిలా తెలియచేస్తున్నారు.

తెలంగాణా రెవిన్యూశిస్తు వసూలును గురించి ఆంధ్రలోవలె మూడు నెలలలో శిస్తులు ఏర్పాటుచేసి వసూలు చేయుట తగదు. ఆ విషయములో ఏమి ఉత్తర్వులు జారీఅయి యుండలేదు డిసెంబరు నెలలో వసూళ్ళ ప్రయత్నము గ్రామాధికారులలో మొదలు పెట్టుతారు. వరిలోతలు రాలేదు అంతేగాక మెట్టమాగాణి పంటల శిస్తులు పాంతము వసూలుచేస్తారు. ఈ సంవత్సరము అతివర్షముల వలన పునాసపంట పోయినది. వేరుశనగకాయ 1/8వంతు పంటకూడ పండలేదు. అనగా పెట్టిన ఖర్చులు ఖర్తీఅయి యుండలేదు.

పునాస, తోన్న, పైసర, నువ్వు ఇత్యాదిపైర్లు పోయినవి. కొంతవరి పంటకూడ దెబ్బతిన్నది. క్యాష్‌పైర్లపైన సర్ ఛార్జీలుకూడ వసూలు చేయుటకు ఉత్తర్వులు జారీచేయబడ్డవి. ఇట్టి స్థితిలో ప్రజా ప్రభుత్వము ప్రజలకొరకు ఏమిచేయవలెనో సత్వరముగా యోచించవలసి యున్నది. లేదేని ప్రజలు బాధపడగలరు. కాబట్టి ఈసంవత్సరమువరకు ఆంధ్రప్రదేశ్ అంతటను సర్ ఛార్జీలు ఆపుచేయవలెను. అనవరి నెలలో శిస్తువసూలు ఆపుచేసి మార్చివరకు పొడిగించవలెను. అవసరమైనచో కొంతశిస్తును ముందు సంవత్సరమువరకు బకాయిందా ఉంచవలెను. కొంతడబ్బును వారి వ్యవసాయావసరముల కొరకు తకావీ రూపమున ఇచ్చుటకు బడ్జెట్టులో కేటాయించవలెను—

కేరళలో నార్వేప్రధాని

మత్స్యపరిశ్రమ ప్రాజెక్టు సందర్శన

నండాకరా, డిసెం 8

నార్వే ప్రధాని గర్హార్డు సన్ విదేశాంగ మంత్రి హాల్‌వార్డ్ లాంగే ఇక్కడ ఘనస్వాగత మివ్వబడినది. ఎర్నాకులమ్‌కు 120 మైళ్ళదూరంలో గల ఈ ప్రదేశంలో నార్వే ప్రభుత్వ సాయంతో భారతదేశం మత్స్యపరిశ్రమాభివృద్ధి కేంద్రాన్ని నిర్వహిస్తున్నది.

.....

హైదరాబాద్‌కు రాక

మీ బాధా నివారణకొఱకు సంప్రదించండి.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రఖ్యాత దివ్యౌషధము

"నవరత్నకల్ప"

కనిపెట్టిన వారు

హైదరాబాదు నందు ప్రతి నెల 10 వ తేదీన సా॥ 4–0 నుండి 7-30 27 వ తేదీన సా॥ 4–0 నుండి 7-30 వరకు.

28 తేది ఉ॥ 7-30 నుండి మధ్యాహ్నం 12-30 వరకు.

తాజ్‌మహల్ హోటల్ కింగ్‌కోఠిరోడ్.

(ఫోన్: 5591) నందు

కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు

గుండెజబ్బు, అజీర్ణవ్యాధులు, నెత్తురు డెడిపోవుట, లుకోడర్మా, లోడశాళ్లు, ఉబ్బసము, మొలలు, మతిమరుపు, హిస్టీరియ, అతిమూత్ర వ్యాధి, మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు "నవరత్నకల్ప" వాడండి.

Navaratna Kalpa Pharmacy
Julundur City (India)

16 వ సంయుక్త వారము

ఆర్.ఆర్. పిక్చర్సువారి

కార్తవరాయనికథ

త్రైకిళ్ళి...రామన్న

దా: ఎన్. టి. రామారావు, సావిత్రి రమణారెడ్డి, గిరిజ, కన్నాంబ.

రీగల్

హైదరాబాద్.

సెలక్టు

బొల్లారం

[కన్నాటకఫిల్మ్స్ విడుదల]
(Frupix)

విళంబి సం॥ కార్తిక బ॥ చతుర్దశి
రా 2-2 విశాఖ ప 12-5
వ వ 8-40 మొ: 5-6 వరకు
(శాలివాహన శకము: 18-9-1880)
1958 డిసెంబర్ 9 మంగళవారము.

గ్రామపరిశ్రమాభివృద్ధి

"గ్రామ పరిశ్రమాభివృద్ధికి అయిదు సోపానములు గలవు. పరిశోధకులు అందు మొదటి సోపానమునకు చెందిన వారు. వారి నిరంతర కృషి సాగనిచో ప్రగతియే లేదు. కాన వారి సంఖ్య అనన్యముగ పెరిగిపోవలె."

--- వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 డిసెంబర్ 9

మంగళ వారము

స్నాతకోపన్యాసాలు

ఈ వారము మన దేశములోని కొన్ని విశ్వ విద్యాలయాల స్నాతకోత్సవాలు జరిగినవి ఈ విధముగా స్నాతకోత్సవాలు గావించుకొనిన విశ్వవిద్యాలయాలలో అలీగఢ్, ఢిల్లీ, ఆంధ్ర అణ్ణామలై విశ్వ విద్యాలయాలు పేర్కొనదగియున్నవి. పెద్దలైనవారు యీ సందర్భమున స్నాతకోపన్యాసాలను యిచ్చి, భావి భారత పౌరులకు సముచితమైన ఉపదేశము గావించియున్నారు.

నేటి విశ్వ విద్యాలయ పట్టభద్రులు రేపటి సమాజానికి నాయకులు. డిగ్రీలు తీసికొనిన తరువాత, యీ పట్టభద్రులు వివిధ రంగాలలో కర్తవ్య నిర్వహణ గావించవలసినవారైయున్నారు. రేపు మన దేశంలో జరుగవలసిన అభివృద్ధికి యీ పట్టభద్రులు బాధ్యత వహించవలసినవారై యున్నారు. ఈ బాధ్యత, యీకర్తవ్యము మిక్కిలి గురుతరమైనవి; అత్యంత పవిత్రమైనవి. ఈబాధ్యతను, యీకర్తవ్యమును సక్రమముగా నెరవేర్చుట మీద మన దేశ అభివృద్ధి ఆధారపడియున్నది. కావుననే, యీస్నాతకోత్సవసందర్భాలలో ప్రసంగించిన పెద్దలు యీ బాధ్యతను గూర్చి, యీకర్తవ్యమును గూర్చి విపులముగా ప్రసంగించి యున్నారు.

ఈ స్నాతకోపన్యాసాలలో రెండు ఉపన్యాసాలను గూర్చి ప్రత్యేకముగా ప్రస్తావించవలసి యున్నది. ఈ రెండు ఉపన్యాసాలను భారత దేశములోని విద్యావంతులైన యువతీ యువకులందరును జాగ్రత్తగా చదివి జీర్ణముగావించుకొనవలసి యున్నది. అలాగనే విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసమునిచ్చిన శ్రీహుమాయూన్ కబీరు ఒకమారు భారత దేశ చరిత్రను సమీక్షచేసి, భారతీయసంస్కృతిలోని ఉదాత్తతను, ప్రత్యేకతను వెల్లడి గావించియున్నారు. భారత దేశము హిందూ, బౌద్ధ మతాలకు పుట్టినిల్లు; ఇస్లాం, క్రైస్తవమతాలకు మెట్టినిల్లు. ఆర్య, ద్రావిడ, ముస్లిం, క్రైస్తవ, సంస్కృతులను ఆకళించుకొనిన ప్రత్యేక గౌరవము సకలప్రపంచములో ఒక్క భారత దేశానికే చెందుచున్నది ఈ ఆకళించుకొనుటలో, వెనుకాడినవారి వలన ప్రతిబంధకాలు కల్పించిన వారివలన జరిగిన హానిని శ్రీ హుమాయున్ కబీరు గారు ప్రస్తావించి, యీనాడు చరిత్ర వలన గుణపాఠము నేర్చుకొని, నవభారత నిర్మాణానికి నడుముకట్టవలెనని చేసిన ఉద్బోధ అత్యంత సముచితమైనది.

ఢిల్లీ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సందర్భములో ప్రసంగించిన భారత ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ ఉపన్యాసము యీ స్నాతకోపన్యాసాలన్నింటిలో అత్యంత ఉదాత్తమై, ఉజ్వలమై గంభీరమై భావప్రేరకమైయీ నాటి తరమువారికి సరియైన దారిని చూపించుచున్నది. ఆధునిక విజ్ఞానమును, భారతీయ సంస్కృతికి అనుగుణముగా స్వీకరించి, మానవత్వపు విలువలను పెంపొందించుకొనవలసిన అవశ్యకత కలదని శ్రీ నెహ్రూ తెలిపిన అభిప్రాయము మిక్కిలి విలువ గలది. తమ ఉపన్యాసములో శ్రీనెహ్రూ యీనాడు సమాజము అతి వేగముగా పురోగమించుచున్నదనియు, కావున యువతీ యువకుల మనస్సులు స్తబ్ధముగా నుండుట సమంజసము కాదనియు, స్తబ్ధత్వము దేశాభివృద్ధికి ప్రతిబంధకమనియు, ఆధ్యాత్మిక జీవితానికి, ప్రేమకు, సత్యానికి ప్రాతిపదికయైన శాశ్వతమైన విలువలను పెంపొందించుకొనవలెననియు, గాంధీజీ ఉద్దేశించిన విప్లవము ఇంకను పూర్తి కాలేదనియు, దేశ శ్రేయస్సును కాంక్షించి, యీ విప్లవమును పూర్తి చేయవలసిన బాధ్యత భారత యువతీ యువకులు స్వీకరించవలెననియు ఆదేశించినారు. ఈ ఆదేశమును గమనించి తమ కర్తవ్య నిర్వహణకు కావలసిన శారీరక, మానసిక, నైతిక శక్తులను అభివృద్ధి చేసికొనుటకు యువతీ యువకులు కృషి చేయవలసియుండును.

13 నుండి 20 వరకు చేతిపనుల వారోత్సవం

ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహణ

హైదరాబాద్, డిసెం 8

ఆంధ్రప్రదేశ్ అంతటా ఈ నెల 13 నుండి 20 వరకు నాల్గవ అఖిలభారత చేతివృత్తుల వారం జరుపబడుతుంది ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ముఖ్యమంత్రి 13 వ తేది సాయంత్రం 5-30 గంటలకు ఈ వారోత్సవాలను ప్రారంభిస్తారు. 20 వ తేదీ వరకు 2-30 నిముషాలకు కుటీర పరిశ్రమల స్టాల్‌లో జరిగే కళాకారుల సమావేశాన్ని చిన్న తరహా పరిశ్రమల మంత్రి ఎ. భగవంతరావుగారు ప్రారంభిస్తారు.

సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం

ఆహార ధాన్యాల ధరల పెరుగుదలను గూర్చి చర్చించుటకు

సికింద్రాబాద్, డిసెం 8

కొందరు కౌన్సిలర్ అభ్యర్థనను పురస్కరించుకొని సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం పెరుగుతున్న ఆహార ధాన్యాల ధరలగూర్చి ఈ నెల 18 వ తేది సాయంత్రం నాల్గుగంటలకు జరుగుతుంది. ఈ ధరల అదుపులోనికి తేవడానికి కార్పొరేషన్ తీసుకొనవలసిన చర్యలగూర్చి ఆలోచించడమవుతుంది

ఆంధ్రాభ్యుదయ ఉత్సవాలు

నవమ ఆంధ్రాభ్యుదయోత్సవాలు జరుగుటకు యింకా ఎంతో కాలము మిగిలిలేదు. నగరములోని వేలాది జనులను ఆకర్షించు ఆంధ్రాభ్యుదయోత్సవములనుగూర్చి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు ఒక్కపాతి ఎనిమిది సంవత్సరాల వెనుకకు దృష్టిని విలోకిస్తే అభ్యుదయోత్సవాల ఘనత, అవి సాధించిన ఉన్నత స్థాయి, అవి హైదరాబాద్ నగర వాసులలో చూరగొన్న ఆదరాభిమానాలు సుస్పష్టం కాగలవు.

నాడు 1950 ప్రాంతాన తెలంగాణములో ముఖ్యముగా హైదరాబాద్ నగరములోని విద్యార్థులలో తెలుగు భాషాభిమానము, తెలుగు 'సంస్కృతి చిహ్నములు, తెలుగు చరిత్ర యొక్క పరిజ్ఞానము మిక్కిలి తక్కువ. నాటి అభోవదాస్యాన్ని, నిరభిమానాన్ని, సాంస్కృతిక పతనాన్ని తొలగించి ముందు వచ్చే తరానికి తెలుగు శౌర్యమును వంటపట్టించు ఉద్దేశముతో కొందరి పెద్దల సమష్టి సంఘముచే ఆంధ్రాభ్యుదయోత్సవాలు ప్రారంభించబడినవి. నాడు తెలుగు భూమి కథ ఒక ఖండకావ్యము, ముక్కోటి తెలుగువారు ముక్కచెక్కలై యున్నారు. ఇతర ప్రాంతములలోని తెలుగు వారితో మానసిక సంబంధాలను ఏర్పరచి తెలంగాణము మరియు ఆంధ్రల మధ్య సాంస్కృతిక ఐక్యతను కల్గించుటకు ఆంధ్రాభ్యుదయోత్సవాలు మిక్కిలిగా ఉపకరించినవి. వివిధ ప్రాంతములలోని తెలుగు ప్రముఖులను, కళాకారులను, సాహితీవేత్తలను, ఆహ్వానించుటద్వారా పై ఉద్దేశ్యము నెరవేరినది వివిధ కళాశాలలోని విద్యార్థులచే ఆంధ్రాభ్యుదయోత్సవముల వేడికనుండి తెలుగు జాతి యొక్క మహోజ్వల చరిత్రీ గానము చేయబడినది. తెలుగువారి సంస్కృత సభ్యతలను ప్రతిబింబించే మనోజ్ఞమైన, మైమరపించేసే నృత్య నాటికాది ప్రదర్శనలు, రసరాగ రంజితములై హృదయోల్లాసము కల్గించే వివిధ కళా ప్రదర్శనలు, నిష్ణాతులచే ఆలోచనలు రేకెత్తించే ఉపన్యాసములు, సాహితీ సమాలోచనలు, కవి సమ్మేళనములు, వివిధ రంగాలలో పోటీ కార్యక్రమాలు. ఆంధ్రాభ్యుదయోత్సవముల సందర్భమున ప్రతి సంవత్సరము ఏర్పాటు చేయబడుతున్నవి. ప్రతి సంవత్సరము వరుసగా నాలుగురోజులు తెలుగుతనము తొణికిసలాడుతూ, పండుగవలె జరుపబడుతున్న ఆంధ్రాభ్యుదయోత్సవాలు

జంటనగరములలోని వేలాది జనులను ఆకర్షించుచున్నవి ఆబాలగోపాలాన్ని, పండితపామరులను పరవశులను చేసే ఆనందాన్ని కల్గించుచున్నవి. క్రమక్రమంగా ఉత్సవ కార్యక్రమాలు విస్తృతముగావించబడుతున్నవి. సాహితీవేత్తలు, కళారాధకులు, విద్యావేత్తలు, సంఘసేవకులు మొదలగు వారందరికిని అభ్యుదయోత్సవాల స్వాగతము పలుకుచున్నది తెలుగు దేశములోని ప్రముఖులలో గత ఎనిమిది సంవత్సరాలలో అభ్యుదయోత్సవాల వేదిక నలంకరించనివారు అరుదు అని చెప్పిన అతిశయోక్తి కాదు. ఇదియే అభ్యుదయోత్సవాలు అందుకున్న స్థాయికి, అవి గడించిన ప్రాముఖ్యతకు నిదర్శనము. తెలుగు సాంస్కృతి శాఖి వృద్ధిని సాధించి, విద్యార్థులలో నిద్రాణమైయున్న ప్రతిభా చాతుర్యాలను జాగృతపరచుటలో ఈఉత్సవాలద్వారా నిరంతరమైనకృషి జరుపబడుతున్నది అభ్యుదయోత్సవాలలో గమనీయమైన మరియొక విశేషాంశము విద్యార్థుల కార్యశీలత. అభ్యుదయోత్సవములను విజయవంతముగా నిర్వహించుటకు విద్యార్థులు పడుతున్న శ్రమ, వారి కార్యదీక్ష, సంఘభావము మున్ముందు దేశపౌరులుగావారు నిర్వర్తించువిధికి మిక్కిలిగా తోడ్పడగలవని భావించుచున్నాము.

అభ్యుదయోత్సవాలవేదిక క్రమక్రమానుగుణ్యంగా విశాలమవుతున్నది. గత సంవత్సరము ఉత్సవాలలో పాల్గొన్నవి 31 కళాశాలలు మాత్రమే ఈ సంవత్సరము ఆ సంఖ్య 44 కు పెరిగినది. ఈ అభివృద్ధికి తగినట్టు కార్యక్రమాలు కూడ పెంపొందవలసిన ఆవశ్యకతగలదు. గడచిన సంవత్సరాలలో అభ్యుదయోత్సవాల ద్వారా సాధించినదానికన్న ఇకముందు సాధించవలసినది ఎంతోకలదని మేము భావించుచున్నాము. మారుతున్న పరిస్థితుల దృష్ట్యా విద్యార్థుల సాంస్కృతిక పురోగమనానికి, మానసికవికాసానికి అభ్యుదయోత్సవాల కార్యక్రమాలను ఇంకను ఉన్నతమైన స్థాయిలో నిర్వహించవలసిన అవసరములకలదు. పై విషయాలను దృష్టియందు నిలుపుకొని ఈ సంవత్సరము డిసెంబరు 18, 19, 20 మరియు 21, తేదీలలో నవమ ఆంధ్రాభ్యుదయోత్సవాలు నిర్వహింపబడనున్నవి. అఖిలభారత స్థాయిలో ఖ్యాతిగడించిన ప్రముఖులను, ప్రసిద్ధులైన సాహితీవేత్తలు, కళాకారులు ఈ యేటి ఉత్సవములకు ఆహ్వానింపబడినారు. ఈ సంవత్సరపు కార్యక్రమములు గతమునకంటే మిక్కిలి గంభీరముగా, సజీవములై, మనోరంజకములై యుండుటకు ప్రయత్నములు జరుగుతున్నవి.

ఇంత భారీఎత్తున నాలుగు రోజులు నిర్వహించబడు ఏకార్యక్రమాలైనా అందులో విద్యార్థి కార్యక్రమాలను పెద్దల వార్షిక, అర్థిక ఆశీర్వాదములు అత్యంతావశ్యకములు. తమ బిడ్డలు నిర్వహించు కార్యక్రమాలు విజయవంతములై వారి భావి జీవితాలు పుష్పించి, ఫలించాలని, తమ జాతి గౌరవ పరిమళం దిగంతములను వ్యాపించాలని ఆశించని వారుండరు. గడచిన సంవత్సరాలలో ఆంధ్రాభ్యుదయోత్సవాలకు వలసినంత సహకారము, సానుభూతి, పెద్దలు, పిన్నల నుండి మాకులభించినవి. పెద్దల ఈతరాభిమానాలు విద్యార్థుల కార్యక్రమాలు విజయవంతమగుటకు సహాయపడినవి. ఇప్పుడుకూడా అడిగినంతనే అందరినుండి ఉస్మానియా విశ్వవిద్యాలయ అఖిలకళాశాలాంధ్ర విద్యార్థి సమష్టి సంఘముచే నిర్వహించబడు ఆంధ్రాభ్యుదయోత్సవాలకు తగిన ఆర్థిక సహకారము, ఆదరము లభించగలవని ఆశించుచున్నాను.

—శ్రీడి ఆనందరావు

అన్ని రాజ్యాలమధ్య స్నేహ సామరస్యాలు

ప్రపంచశాంతి సుస్థిరతకు ఆవశ్యకమని నార్వే ప్రధాని

క్విల్లాన్, డిసెం 8

ప్రపంచశాంతి సుస్థిరతకు మానవాళి సంక్షేమానికి వివిధ దేశాలమధ్య సామరస్య సహకారాలు పెంపొందాలని నార్వే ప్రధాని గర్హార్డు సన్ ఇక్కడ పేర్కొన్నారు. భారతదేశం వలె నార్వేగూడా ప్రపంచ శాంతికి దోహదమిస్తున్నదని సూచించారు.

క్విల్లాన్ మున్సిపాలిటీ సమర్పించిన స్వాగత ప్రశస్తికి సమాధానమిస్తూ కేరళ రాష్ట్రంలో మత్స్య పరిశ్రమాభివృద్ధికి నార్వే ఇస్తున్న సహాయం తమ స్నేహవాంఛకు చిహ్నమని అన్నారు

నార్వే ప్రధాని మున్సిపాలిటీ సమర్పించిన సన్మాన పత్రాన్ని బైర్‌మెన్ శేషన్ పొట్టి చదివారు. ఉభయ దేశాల స్నేహ సంబంధాలు దృఢతరం కావాలని కోరారు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

తాలూకా కేంద్రాలలోని లోకల్ ఫండ్ ఆసుపత్రులు

జిల్లా పరిషత్తులకు కలెక్టర్లు అధ్యక్షులుగా ఉండరాదు

పలువురు కాంగ్రెసు శాసన సభ్యుల అభిప్రాయం

హైదరాబాద్, డిసెం 8

పరిపాలనా వ్యవహారాల్లో వికేంద్రీకరణ పద్ధతికి అవకాశం కల్పిస్తూ బ్యాతరాయ్ మెహతా కమిటీ సిఫార్సుల ప్రకారం తయారు చేయబడిన పంచాయత్ సమితులు-జిల్లా పరిషత్తుల బిల్లు పై నేడు కాంగ్రెసు శాసనసభా కాంగ్రెసుపార్టీ నాల్గు గంటలపాటు అసంపూర్ణ చర్చ జరిపింది.

ప్రస్తుత జిల్లాబోర్డులు రద్దయి వాటి స్థానే జిల్లా పరిషత్తులు ఏర్పాటవుతాయి. ఈ బిల్లు రాష్ట్ర గెజెటులో ప్రచురింపబడింది-

నేడు జరిగిన శాసనసభా కాంగ్రెసు పార్టీ సమావేశానికి డిప్యూటీ నాయకుడు శ్రీ ఎం. వళ్ళంరాజు అధ్యక్షత వహించారు.

పలువురు యీ బిల్లుపై ప్రసంగిస్తూ జిల్లా పరిషత్తుల అధ్యక్షులు జిల్లా కలెక్టర్లు కాక అనధికారులై ఉండాలని సూచించారు. బిల్లు ప్రకారం పరిషత్తు అధికారాలకు అధికారులకే ఎక్కువ సంక్రమించేట్లు ఉన్నందున ప్రభుత్వ అధికార వికేంద్రీకరణోద్దేశం సఫలం కాదని వారు విమర్శించారు

కార్యనిర్వహణ సంస్థలుగా ఉండే పంచాయత్ సమితుల్లో శాసనసభ్యులకు ఓటింగ్ హక్కును కల్పించనందుకు కూడా పలువురు విమర్శించినట్లు తెలుస్తున్నది. (ఎ.ఎన్.ఎస్)

ఉపాధ్యాయ సంఘ యెన్నికలు

నారాయణఖేడ్, డిసెం 8

ఇటీవల నారాయణఖేడు ప్రభుత్వోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ విఠల్ రెడ్డిగారి అధ్యక్షతను జరిగిన తాలూకాశాఖ ప్రభుత్వోపాధ్యాయ సంఘమునకు, రాబోవు సంవత్సరమునకు యీ క్రింది సభ్యులు యెన్నుకొనబడిరి

అధ్యక్షుడు: శ్రీచంద్రారెడ్డి కార్యదర్శి శ్రీనరసిమహారి, కోశాధిపతి: శ్రీ దత్తాత్రిరావు, సహాయ కార్యదర్శి: శ్రీ కేశవరావు, కార్యనిర్వాహక కార్యదర్శి: శ్రీ తుకారాం.

జిల్లాఉపాధ్యక్షులు శ్రీ వీరమల్లా గౌడు ఉపాధ్యాయసంఘ ఆశయములను తాలూకా ఉపాధ్యాయులకు విపులపరచిరి.

దాదాపు అన్నిటినీ ప్రభుత్వం స్వాధీన పర్చుకొన్నదని మంత్రి వివరణ

హైదరాబాద్, డిసెం 8

కార్మికమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు రాష్ట్ర శాసన సభలో ముఖ్యమంత్రికి బదులు శ్రీ కాళి రెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ లోకల్ ఫండ్ వైద్య సంస్థల్ని రాష్ట్రీయం చేసే పథకంకింద ఆంధ్ర ప్రాంతంలోని తాలూకా కేంద్రాలలోనున్న లోకల్ ఫండ్ వైద్య సంస్థలన్నిటిని ప్రభుత్వం స్వాధీనపర్చుకొన్నదన్నారు.

ఈ ఆసుపత్రిల్ని తీసుకోవడము వలన అయ్యే ఖర్చుకుగాను ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో రు. 10 లక్షల 10 వేలను ప్రభుత్వం కేటాయించినదని ఆయనన్నారు.

ఇంకా తాలూకా కేంద్రాలలోగల 21 ఆసుపత్రులు డిస్పెన్సరీలను ప్రభుత్వం తీసుకోవలసి ఉన్నదని మంత్రి అన్నారు. అందు కర్నూలు జిల్లాలో ఐదు, నెల్లూరు, కృష్ణాజిల్లాలలో నాలుగేసి, శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలో రెండేసి, కడప పశ్చిమ గోదావరి జిల్లాలలో ఒక్కొక్కటి ఉన్నవి.

గ్రామోద్యోగులపై చర్య

ఆయన రెవిన్యూ మంత్రికి బదులు శ్రీ ఎన్ సి. శేషాద్రి ప్రశ్నకు జవాబిస్తూ 154 గురు గ్రామోద్యోగుల్ని సస్పెండ్ చేయడం జరిగిందనీ, 115 గురిని తొలగించామనీ, వలుగురికి ఐదేసి రూపాయల జరిమానా విధించబడిందనీ, దీనికి కారణం జమాబందీ పనికి హాజరు కాకపోవడమనీ తెలియజేశారు సమ్మెను నిర్బంధంగా విరమించడంలో సస్పెండ్ చేయబడిన, తొలగించబడిన గ్రామోద్యోగులనందరినీ తిరిగి పనిలోకి తీసుకోవడం జరిగిందని మంత్రి అన్నారు

గృహనిర్మాణ పథకం

పారిశ్రామిక గృహ పథకం క్రింద యీ ఆర్థిక సంవత్సరం యిండ్ల నిర్మాణానికి రు. 8 లక్షలు మంజూరి చేయబడినవని శ్రీ కాళిరెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ సహకార మంత్రి శ్రీ మెహదీ నవాజ్‌జంగ్ అన్నారు తెలంగాణ ప్రాంతంలో గత సంవత్సరం చేపట్టిన పనుల్ని పూర్తి చేయడానికీ, ఆంధ్ర ప్రాంతంలో కొత్త పథకాలకూ పాతవాటిని పూర్తి చేయడానికీ యీ మొత్తం ఖర్చు చేయబడుతుందని అయనన్నారు.

తెలంగాణ ప్రాంతంలో పూర్తి కాకుండా నిలిచిపోయిన పథకాల వివరాలనిస్తూ హైద్రాబాద్ నగరములో సీతాఫలమండి, కవాడిగూడ, ముషీరాబాద్‌లలోనూ, వరంగల్‌లోనూ యిండ్ల నిర్మాణము కొనసాగుతున్నదన్నారు. ఆంధ్ర ప్రాంతంలో నందిగామ, గూడూరు విజయవాడలలో పారిశ్రామిక గృహవసతి పథకంకింద క్వార్టర్ల నిర్మాణం జరుగుతున్నదిత్వరలో విశాఖపట్నం గుంటూరు గుంతకల్‌లలో ఒకటోట 150 క్వార్టర్ల చొప్పున త్వరలోనిర్మించడం ప్రారంభమౌతుందన్నారు.

ఎలక్ట్రిసిటీ పథకాలు

విద్యుచ్ఛక్తి, నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు, ప్రశ్నకుజవాబిస్తూ ఎలక్ట్రిసిటీపథకాలపైవడ్డీ రేటును ప్రభుత్వంతగ్గించలేకపోయిందన్నారు. ప్రభుత్వం ఋణాన్ని పొందేటప్పుడు ఉండే వడ్డీరేటు తగ్గనిదే యీవడ్డీరేటు తగ్గే అవకాశం లేదన్నారు. ఇతర ఉత్పత్తి పథకాల రేటు విషయం కూడ యిదే విధంగా ఉంటుందన్నారు.

మంత్రి శ్రీ సంజీవయ్య శ్రీ జి ఎల్లమందారెడ్డిప్రశ్నకుజవాబిస్తూ అల్టర్నేటింగ్ వర్క్స్ మేనేజ్‌మెంటును స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వము సంకల్పించడం లేదన్నారు.

ఉద్యోగులకు క్వార్టర్స్

మంత్రి శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ ప్రశ్నకు జవాబిస్తూ 100 లో నూనాలుగు క్వార్టర్స్ మాత్రమే నగరములో సీనియర్ ఉద్యోగులకు కేటాయించబడినవన్నారు- ప్రభుత్వం సీనియర్ ఉద్యోగులకు క్వార్టర్స్‌లేమి నిర్మించలేదు. అన్నివిషయాలూ పరిశీలించే యిండ్లను కేటాయించడము జరిగింది గనుక నిలిపివేసే ప్రశ్న లేదన్నారు.

హైదరాబాద్ రిక్షా డ్రైవర్ల సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్, డిసెంబర్ 8

హైదరాబాద్ రిక్షా డ్రైవర్ల యూనియన్ సర్వసభ్య సమావేశంలో వచ్చే సంవత్సరానికై శ్రీ జి వెంకటస్వామి ఎం-ఎల్-ఎ అధ్యక్షునిగాఎన్నికయినారు. మిగతా కార్యవర్గ వివరాలు ఇవి:

ఎమ్ ఎ. రషీద్ ఉపాధ్యక్షులు, ధులాయిఖాన్ ప్రధాన కార్యదర్శి, పాపిరెడ్డి సహాయ కార్యదర్శి, బాబు ప్రసాద్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్. ఎమ్. హుసేన్ కోశాధికారి, కార్యవర్గ సభ్యులుగా ఇంకొక 17గురు ఎన్నికయినారు

చిత్తూరుజిల్లా సహకార బ్యాంక్ రద్దు

శాసనమండలిలో వాయిదా తీర్మానం త్రోసివేత

హైదరాబాద్, డిసెం 8

చిత్తూరుజిల్లా సహకార బ్యాంక్‌ను రద్దు చేయడంపై శ్రీ ఐ. సదాశివన్ (కమ్యూనిస్టు) ప్రతిపాదించగోరిన వాయిదా తీర్మానాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో అధ్యక్షుడు పద్మభూషణ మాడపాటి హనుమంతరావు గారు నేడు త్రోసివేశారు.

ఈ విషయం అంత ముఖ్యమైనది కాదు, ప్రజలకు ఆ పక్షిని కల్గించేది కాదని అధ్యక్షుడు అన్నారు.

విజయవాడ పట్టణంలో లారీ ప్రమాదాలు పెరగడంపై శ్రీ జి. రాజారావు (సోషలిస్టు) ఒక వాయిదా తీర్మానానికి నోటీసు యిచ్చారనీ, యిందుకు సంబంధించిన మంత్రి లేరు సభలో ఒక ప్రకటన చేస్తానని అధ్యక్షుడు అన్నారు.

మంత్రుల ప్రకటనలు

శాసనమండలిలో నేడు రెవిన్యూ మంత్రి శ్రీకళా వెంకటరావు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో యిటీవల సంభవించిన వరదలపై ఒక ప్రకటన చేశారు వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి తిండిగింజల ధరలపై ఒక ప్రకటన చేశారు

ఆర్థిక మంత్రి శ్రీకాసు బ్రహ్మానంద రెడ్డి 1958-59 సంవత్సరానికి సప్లిమెంటరీ డిమాండ్లను ప్రతిపాదించారు.

ఈ ప్రకటనలు, సప్లిమెంటరీ డిమాండ్లు లోగడ శాసనసభలో ప్రతిపాదించబడినవి.

అసెంబ్లీని వాయిదావేసి ఆర్డినెన్సుల జారీ

సభలోని అన్నివర్గాల సభ్యుల అసంతృప్తి ప్రకటన: ప్రభుత్వానికి స్పీకర్ సలహా

హైదరాబాద్, డిసెం 8

సెప్టెంబర్ లో శాసనసభను వాయిదావేసి ఆతరువాత కొన్ని ఆర్డినెన్సులను జారీ చేయడంపట్ల ఆంధ్రప్రదేశ్ శాసనసభలో కాంగ్రెసు మరియు ప్రతిపక్ష సభ్యులు నేడు తమ అసంతృప్తి ప్రకటించారు.

ఆ విధంగా శాసనసభను వాయిదా వేయడం ప్రభుత్వం తన అధికారాన్ని దుర్వినియోగం చేయడమేనని కొందరు సభ్యులు పేర్కొన్నారు.

సభ్యులు వెలిబుచ్చిన అసంతృప్తిని పరిగణనలోనికి తీసుకోవాలనీ, ప్రభుత్వం సభను వాయిదావేసే తమ అధికారాన్ని అత్యవసర పరిస్థితులలోగాని వినియోగించరాదనీ స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు మంత్రివర్గానికి సలహా యిచ్చారు సభ వాయిదాపడిన తరువాత జారీ అయిన ఆర్డినెన్సులన్నిటినీ మళ్ళీ సభ సమావేశమైన తొలిరోజున సభముందుంచాలనికూడా ఆయన సలహా యిచ్చారు.

నేటి సభాకార్యక్రమంలో ఆర్డినెన్సుల స్థానే ప్రతిపాదించబడేబిల్లుల్ని చూసి శ్రీకల్లూరు సుబ్బారావు (కాంగ్రెసు) యీ అంశాన్ని నేడు శాసనసభలో లేవదీశారు. సెప్టెంబర్ ఆఖరు వారంలో సభ వాయిదా వేయబడిన తరువాత నాలుగు ఆర్డినెన్సులు జారీ చేయబడినవని ఆయనన్నారు సభ యిక కేరోజులో సమావేశ మౌతుందనగా అందొక ఆర్డినెన్సు జారీ చేయబడింది అత్యవసరంకాని అంశానికి చెందినదే ఆ ఆర్డినెన్సు. అందువలన అది ప్రభుత్వం తన అధికారాల్నిదుర్వినియోగం చేయడం క్రిందికి వస్తుందన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లిసుందరయ్య అత్యవసరమైన, అసాధారణ పరిస్థితులలోనే ఆర్డినెన్సులను జారీచేయాలన్నారు. 1. తూములు, కొలతలకు, 2. సాధారణ అమ్మకపన్ను, 3. భూదీ మరియు గ్రామ పరిశ్రమలు. 4 హైదరాబాదుమరియు సికింద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి నాలుగు ఆర్డినెన్సులు జారీ చేయబడినవి. కేంద్ర ప్రభుత్వం తూనికలు కొలతలపై జారీచేసిన బిల్లు ఆరు మాసాలకి మే నెలలో చట్టం చేయబడింది ఆగస్టులో శాసనసభ సమావేశంలో ఉంది. ప్రభుత్వం అప్పుడే ఆ బిల్లును తెలపలసింది. అప్పటికి ఆశాఖ నిద్రపోతూఉ

రేడియో

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

బుధవారం, డిసెంబర్ 10

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని, 7-00 హైదరాబాద్ బి వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 హైదరాబాద్ బి వలె, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 పత్రికా సమాప్తి.

మ॥ 12-30 సుగమసంగీత్ [ఎ.భ], 1-00 హైదరాబాద్ బి వలె, 2-00 శాస్త్రీయసంగీత్ (భ), 2-10 ఉ-వా, 2-30 పాఠశాలలకు [ఉర్దూ], 2-50 కానూన్ వార్తలు: నిలయ విద్యాంసులు, 3-00 హైదరాబాద్ బి వలె. 4-15 వాతావరణ సూచన, పత్రికా సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హైదరాబాద్ బి వలె 6-15 సాంస్కృతిక కార్యక్రమము [ఉర్దూ] 7-00 హైదరాబాద్ బి వలె, 7-15 ఆకాశ్ ప్రసారణ, [భ] హైదరాబాద్ ప్రసంగము [హిందీ] 7-30 హైదరాబాద్ బి వలె, 7-45 సేల్ కేమెరాన్ మే సమీక్ష (ఉర్దూ) వెంకటాచలం 7-55 విరామసంగీతము 8-00 హైదరాబాద్ బి వలె 8-30 ఢిల్లీనుండి రిలే 8-50 ఆకాశ్ మానస్ బోర్ [స్వజాతంత్ర] ప్రసంగము [హిందీ] 9-00 అం.వా, 9-15 ఉ.వా, 9-30 హైదరాబాద్ బి వలె 10-00 బొంబాయి నుండి రిలే 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తె-వా, 7-15 కమలా రాఘవన్ 7-45 హైదరాబాద్ ఎ వలె 8-00 అం-వా, 8-15 హైదరాబాద్ ఎ వలె 8-45 పత్రికా సమాప్తి.

80.86మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము 1-30 లయవిన్యాసం: నిలయ విద్వాంసులు 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ ఎ వలె 2-10 ఎమ్ ఎస్. సుబ్బలక్ష్మి [భ] 2-20 ఓలేటి వెంకటేశ్వర్లు [ఎ.భ]. 2-50 హైదరాబాద్ ఎ వలె 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడనుండి రిలే) 3-30 విరామసంగీతం. (భ) 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు. 4-15 వాతావరణ సూచన. పత్రికా సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-05 ప్రాంతీయవార్తలు. 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 "చర్చ వేదిక" వర్ణాంతర వివాహాలు సామరస్య సాధనాలా? చర్చ 7-45 హైదరాబాద్ ఎ వలె 8-00 పద్మావతీ చరణచారణ చక్రవర్తి పద్యనాటిక రచన: శివశంకరస్వామి 8-30 హైదరాబాద్ ఎ వలె 9-00 అం-వా. 9-15 లలిత సంగీత్ 9-30 కమలారాఘవన్ 10-00 హైదరాబాద్ ఎ వలె 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 పత్రికా విశేషాలు 6-40 భక్తిరంజని: 7-00 తె-వా, 7-15 కమలారాఘవన్ [హైదరాబాద్ నుండి రిలే] 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 టి పి. సుబ్రహ్మణ్యపిళ్లై. నాదస్వరం (భ), 1-30 టి ఎస్. బాల సుబ్రహ్మణ్యం (భ), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3-30 మండ బలరామశర్మ: వేణువు 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు [హైదరాబాద్ నుండి రిలే] 4-05 వాతావరణ సూచన, పత్రికా సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తె-వా 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 "చర్చ వేదిక" వర్ణాంతర వివాహాలు సామరస్య సాధనాలా? చర్చ [మద్రాస్ నుండి రిలే] 7-40 ఫిల్మ్ సంగీతం [భ] 8-00 పద్మావతీచరణచారణచక్రవర్తి ఆద్య నాటిక [హైదరాబాద్ నుండి రిలే] 8-30 ఆంగ్లంలో ప్రసంగం 8-50 ఆలీ అక్బర్ ఖాన్: సరోద్ (భ), 9-00 అం-వా, 9-15 ఎ.ఐ.ఆర్. వాద్యబృందము 9-30 "మృత్యుంజయుని విలాస నాటికా గీతాలు [ఎ.భ], 10-00 మండ బలరామశర్మ: వేణువు 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

పరీక్షా విధానాలపై చర్చ

సికింద్రాబాదు, డిసెంబరు 8

దేశావసరములు, పరిస్థితుల కనుగుణ్యంగా నేటి పరీక్షావిధానం మార్చాలని డిసెంబరు 5 న సికింద్రాబాదు ప్రభుత్వోన్నత పాఠశాలలో ఏర్పాటు చేయబడిన చర్చ యందు ఉపన్యాసకులు వ్యక్తపరచిరి. గ్రేటర్ హైదరాబాదు జిల్లా ప్రభుత్వోపాధ్యాయ సంఘము ఆధ్వర్యమున నగరశాఖచే సమావేశపరుపబడిన యీసభ మున్ముందు ఏర్పరుపబడబోవు విద్యా కార్యకలాపాల్లో మొదటిది. సభకు ప్రభుత్వోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్. అసదుద్దీన్ అధ్యక్షత వహించిరి.

అతిథులను నగరశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఆనందరావు ఆహ్వానించిరి. పిమ్మట కన్వీనర్ శ్రీ జేమ్సు చర్చను ప్రవేశపెట్టిరి. శ్రీ అసదుద్దీన్ పరీక్షావిధానం ప్రామాణికం చేయవలెనని, గ్రుడ్డిగ పాశ్చాత్య విధానం అనుకరించుట హానికరమని ప్రకటించిరి. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. వెంకటేశ్వరరావు పరీక్షలలో అభ్యర్థులు కాపీలు కొట్టకుండా ఉండుటకు ఒకపద్ధతిని సూచించిరి పాఠ్యపుస్తకం మొత్తము మీద 150 ప్రశ్నలు తయారు చేసి, అవి విద్యార్థులకు అందచేసి ప్రతి పరీక్షయందు కొన్నింటిని యెన్నుకొనుట ప్రవేశపెట్టిన నేడు జరుగుచున్న అవినీతిని తగ్గింపగలదనిరి. రాష్ట్ర ప్రభుత్వోపాధ్యాయ సంఘ అధ్యక్షులు శ్రీ వి. పి. రాఘవాచారి తమ ప్రసంగంలో ఉపాధ్యాయులకు నిలబస్ నిర్మాణము, పాఠ్యపుస్తకముల యెన్నిక, పరీక్షల నిర్వహణలయందు తగు స్థానము కల్పించినచో విద్యాస్థాయి హెచ్చగలదని ఉద్ఘాటించిరి. కార్యక్రమము జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ సి. రామయ్య అభినందనములతో ముగిసెను.

కవిత్వవ్యాపారము

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941

హైదరాబాదు, డిసెంబర్ 8

120 రేట్లు. వల్లా ఒక్కంటికి

కొడ్డుబియ్యం	51-8-0	54-0-0
సంబర్లు	51-8-0	62-8-0
పాంబర్లు	66-0-0	71-0-0
మూకలు	84-0-0	47-0-0
వరంగల్ సాం॥	68-0-0	78-0-0
కందులు పెద్దవి	69-0-0	71-0-0
కందులు చిన్నవి	65-0-0	67-0-0
మినుములు	51-10-0	52-8-0
పెసగలు		60-0-0
బెల్లం	37-0-0	51-0-0
పెసర్లు కొ॥	55-0-0	66-0-0
కెల్లకొన్నలు	41-0-0	45-0-0
పచ్చకొన్నలు	26-0-0	36-8-0
ఉరవకాయలు	112-0-0	255-0-0
పసుపు	60-0-0	62-0-0
ఎల్లిగడ్డ కొ॥	16-0-0	26-4-0
వంతపండు కొ॥	55-0-0	80-0-0
నెల్లినువ్వులు	98-0-0	112-0-0
లోధస్ శక్కర (సం॥ 1 కి)		107-0-0
పెద్దకందిపప్పు	95-0-0	100-0-0
చిన్నకందిపప్పు	55-0-0	90-0-0
శెనగపప్పు		74-0-0
పెసరపప్పు		90-00-
మినపపప్పు	70-0-0	71-0-0
లంకవింది	73-0-0	74-0-0
ఆముదాలు	60-0-0	60-8-0
యెర్రనువ్వులు		95-0-0
యెర్రబొబ్బర్లు	51-0-0	55-8-0
ఇలాతికాయచిన్నది		57-2-0

12 రేట్ల మణుగు

అల్లం	4-8-0	5-0-0
మొట్లిగడ్డ	10-8-0	14-0-0
పట్కు నూనె	15-10-0	15-12-0
ఆలుగడ్డలు	-	6-10-0

గోవధ నిషేధాన్ని త్వరలో శాసనం చేయాలి

శ్రీలక్ష్మీనారాయణ శర్మ ప్రకటన

హైదరాబాద్, డిసె: 8

గోరక్షాసమితి కన్వీనర్ లక్ష్మీనారాయణ శర్మ ఈ విధంగా తెలుపుచున్నారు:-

ఆంధ్ర ప్రదేశ్‌లో గోవధ నిషేధానికి సంబంధించిన బిల్లు సెలక్టు కమిటీకి సమర్పింపబడి మూడు సంవత్సరాలు కావస్తున్నా దాని పరిశీలన ఇంతవరకు ముగియ లేదు. ఈ శాసన నిర్మాణ కార్యక్రమాన్ని త్వరిత పరచడానికి గాను స్వామి రామచంద్రవీర్ ఈ మధ్య నిరశనదీక్ష పూనగా ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటి అధ్యక్షులు పి. రంగారెడ్డి ప్రస్తుత అసెంబ్లీ శీతకాల సమావేశంలో ఈ బిల్లు ఆమోదింపబడేలా చేయగలమని హామీ ఇచ్చారు. కాని ఇంతవరకు అట్టి సూచన లేమీ కాన్పించడం లేదు. గోవధ నిషేధం ప్రస్తుతానికి కొన్ని జిల్లాలలో అమలుపరచుటకు సెలక్టు కమిటి సిఫారసు చేయగలదని ఈమధ్య కొన్ని వార్తలు వినవస్తున్నాయి. ఇందువల్ల గూడా కొంత అసంతృప్తి తిరిగి ప్రజలలో ఏర్పడుచున్నది. కావున కాంగ్రెసు ప్రభుత్వం మరియు పి. సి. సి. అధ్యక్షులు తమవాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని కోరుతున్నాను.

సెంట్రల్ స్టోరేజి ఉద్యోగుల రిట్రెంచి మెంట్

గోదాముల మూసివేత కారణంగా

హైదరాబాద్, డిసెంబరు 8

పొదుపుచర్యగా నగరంలోను జిల్లాలలోనుగల గోదాముల మూసివేయడంవల్ల చాలామంది రిట్రెంచి చేయబడినారు. ఇందువల్ల ఐ. ఎన్. టి. యు-సి. అనుబంధంగాగల సెంట్రల్ స్టోరేజి ఉద్యోగుల సంఘంలో అసంతృప్తి చెలరేగినది.

నిరశనదీక్షాపరుని అరెస్టు

హైదరాబాద్, డిసెం 8

ఆంధ్రప్రదేశ్ రహదార్ల ఉద్యోగుల యూనియన్ ఉపాధ్యక్షుడు, హైదరాబాద్ డివిజన్ శాఖ కార్యదర్శి అగు శ్రీ పి. లక్ష్మీదాస్ తమ ఉద్యోగులకు రు. 6 అదనపు కరువు భృతిని ప్రభుత్వం ఇవ్వడం మానివేసినందుకు నిరసనగా మొన్న సెక్రటేరియట్ ద్వారం వద్ద నిరశన దీక్ష ప్రారంభించారు. నిన్నాశనిని పోలీసులు అరెస్టు చేసి జైలు పైన విడుదలచేశారు శనివారదీక్షసదర్భంగా ఊరేగింపు, రోడ్డు క్కాకునసమావేశమూ జరిగాయి.

తమిళాన్ని ప్రాంతీయ భాషగా గుర్తించాలి

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి అభ్యర్థన

హైదరాబాద్, డిసెం 8

మేడ్రస్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ పంచాయతీ సమితి జ్ఞాకు అడ్‌హాక్ కమిటీ (ఫైనాన్స్) మెంబర్ పి. రాఘవన్ తమిళాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతీయ భాషలలో ఒకటిగా గుర్తింపవలెనని ప్రభుత్వాన్ని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడి ప్రజల ప్రధాన భాషలుగా తెలుగు కాక హిందీ, ఉర్దూ, మరాటి, కన్నడసంస్కృతముల గుర్తించినది. తమిళాన్ని గుర్తించకపోవడంవల్ల ఇక్కడి తమిళ అభ్యర్థులు పలువురు పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలందు కూర్చొనుటకు అవకాశం లభించుటలేదు. ఇంట నగరాలలో 2 లక్షల తమిళులు కలరు. ఇక రాష్ట్రపు మిగతా భాగాలలో వీరి సంఖ్య ఎంతో వేరుగా చెప్పవలసిన అవసరంలేదు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతపు పెద్దాల్డు కులములవారు నెల్లూరు, చిత్తూరు తదితర సరిహద్దు జిల్లాలలోని ప్రజలు తమిళాన్ని మాట్లాడుతారు. తమిళాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రాంతీయ భాషగా గుర్తించక పోయినచో వీరికి చాలా అన్యాయం చేసినట్టు కాగలదు

అమెరికన్ పైనీర్ రాకెట్ పతనం

వాషింగ్‌టన్, డిసెంబర్ 8

చంద్రమండలానికి ఉద్దేశించివదలిన అమెరికా పైనీర్ రాకెట్ గత రాత్రి 9-51 నిముషాలకు భూమి వాతావరణపు పైపొరలలో ప్రవేశించి ట్యూనీషియా అల్జీరియాల మధ్య ఆఫ్రికా సహారా ఎడారిలో పడిపోయినదని ఇక్కడి ఖగోళ పరిశోధన శాస్త్ర అధికారులు ప్రకటించారు.

ఇండోనీషియాకు యు. ఎస్. ఆయుధాలు

విదేశాంగమంత్రి సుబాండ్రియో వెల్లడి

జకార్తా, డిసెం 8

అమెరికా యూరోపులు పర్యటించిన మీదట ఇక్కడికి వచ్చిన ఇండోనీషియా విదేశాంగమంత్రి డాక్టరు సుబాండ్రియో యునైటెడ్ స్టేట్సు నుండి ఆయుధాలు కొనే విషయమై తాము సంప్రదించినామని తెలిపారు. అయితే ఇంకా వివరాలు రూపొందించబడలేదన్నారు.

60 మిలియన్ స్టెర్లింగుల విలువగల నౌకాదళ అర్డర్ల సరఫరాకు బ్రిటన్ నిరాకరించిన మాటనిజమేనా అని ఒక పత్రికాప్రతినిధి అడుగగా నౌకా సామగ్రి సరఫరాగూర్చి బ్రిటన్‌ను తాము ఒత్తిడి చేయలేదని తెలిపారు సుబాండ్రియో. యు. ఎస్. స్టేటు సెక్రెటరీ జాన్ ఫాస్టర్ డల్లెస్ తో తాము జరిపిన చర్చలవల్ల ఉభయ దేశాలమధ్య ఏర్పడిన అపోహలు నిర్మూలితమైనవన్నారు.

భయోత్పాత వాతావరణంలో ప్రజలు

కేరళ పరిస్థితిపై బొంబాయిలో శ్రీ వడక్కన్ వివరణ

బొంబాయి, డిసెం 8

కేరళ కమ్యూనిస్టు వ్యతిరేక వర్గాల నాయకుడైన జోసఫ్ వడక్కన్ నిన్న యిక్కడ కేరళ డెమొక్రటిక్ ఫ్రంట్ ఏర్పాటుచేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ కమ్యూనిస్టు పాలకుల భయోత్పాతానికిగురియై కేరళ ప్రజలు స్వేచ్ఛారహిత జీవులుగా ఉన్నారనిఅన్నారు. ప్రజలు కమ్యూనిస్టు పాలనకు వ్యతిరేకంగా వచ్చే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలలో ఓటు చేయగలరనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

ఆయన రెండుగంటల సేపుప్రసంగించినతరువాత "వడక్కన్ ముర్దాబాద్" అనే నినాదాలతో ప్రజలు వేదికపైకి రాబోగా పోలీసులు అడ్డుకొని వడక్కన్‌ను రక్షణతో బయటకు పంపించారు

కారు ప్రమాదంలో బ్రతికి బయటపడిన పిక్నిక్ బృందం

బెంగుళూరు, డిసెం 8

పిక్నిక్‌కు వెడుతున్న ఐదుగురు తమ కారు వ్యవసాయ కళాశాలవద్ద ఒక చెరువులో పడినప్పుడు అదృష్టవశాత్తూ ప్రాణాపాయం లేకుండా తప్పించుకొన్నారు.

అయితే చెరువు గట్టువద్ద బట్టలుతుకుతున్న ఒక స్త్రీపైనుండి పోయినందున ఆమె వెంటనే చనిపోయింది. ఆ సమయం అక్కడికి వచ్చిన ఒక బస్సు డ్రైవరు, ప్రయాణీకులు ప్రమాదానికి గురయినవారిని చెరువునుండి వెలికి తీశారు.

ఒక బస్తా అడ్డుపడినందున చారి తప్పిన ఆకారు సర్వేరాతికి గుద్దుకొని అటుపైన చెర్వులో పడింది.

డల్లెస్ ఆరోగ్యం

వాషింగ్‌టన్, డిసెం 8

వాల్టర్ రీడు సైనిక ఆసుపత్రిలో చేరిన అమెరికా విదేశాంగమంత్రి జాన్ ఫాస్టర్ డల్లెస్ కోలుకొంటున్నాడు.

రెండేళ్ళ క్రితం కేన్సర్ రోగిగా డల్లెస్ చికిత్స పొందారు మళ్ళీ మొన్న శుక్రవారంరాత్రి ఆసుపత్రిలో చేరారు.

పంజాబ్‌లో బియ్యం సేకరణ

చండీఘర్, డిసెం 8

కేంద్రప్రభుత్వ నిల్వలకై ధాన్యాన్ని సేకరించడానికిగాను భారత ప్రభుత్వం పంజాబ్ ప్రభుత్వానికి రు. 1 కోటి 70 లక్షలు ఇచ్చినది. ఇప్పటి వరకు ఈ రాష్ట్రంలో రెండున్నర లక్షల సంచుల బియ్యం సేకరించబడినవి.

కొండలలో పైపులైన్లు వేయడానికి నిర్మించబడిన 80 టన్నుల ఒరువుగల యీ యంత్రం జాపాన్‌లో తయారు చేయబడింది.

4 వ సంయుక్త వారము.

ఇంపైనసంగీతము, హృదయవిదారకమైన ఘట్టములతోనిండి శ్రీ భక్తి, త్యాగములచూపు అత్యుత్తమ చిత్రము.

పతిభక్తి

తా॥ సావిత్రి, శివాజీగణేశన్, జెమినీగణేశన్, తంగవేలు, బాలయ్య, నాగయ్య, మాలతి,

దీపక్ & రాజేశ్వర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

మరియు

రాజరాజేశ్వరి - వరంగల్ - రమేష్ టాకీస్ - నిజామాబాద్.

ప్రభాత్ టాకీస్ - ఖమ్మంమెట్.

రాధాకృష్ణ టాకీస్ - మహబూబ్‌నగర్.

నవయుగ విడుదల.

(Trupix)

పసందైన 10 వ సంయుక్త వారము

సంగీతా వారి ఇంటి గుట్టు

తారలు:- సావిత్రి, ఎన్. టి. రామారావు, రేలంగి, రాజసులోచన.

దిల్‌షాద్ ప్యారడైజ్

హైదరాబాద్. సికిందరాబాద్.

మార్కండేయ- వరంగల్.

(Trupix) భ్రమియా విడుదల.

విజయవంతమైన 8వ సంయుక్త వారము

బాసుచిత్రా మందిర్ వారి

* సవేర *

తా॥ అశోక్‌కుమార్, మీనాకుమారి, బిపిన్‌గుప్త.

రాయల్ చిత్రా

హైదరాబాద్. సికిందరాబాదు.

(Trupix) శ్రీసినీ కార్పొరేషన్ రిలీజ్.

డిశంబర్ 8 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు

ప్రతి రోజు సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ.

తెనాలి రామకృష్ణ

నటవర్గము: జమున, నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, భానుమతి.

కమల్ టాకీస్ - హైదరాబాదు.

తగ్గింపు రేట్ల పై

12-12-58 శుక్రవారముసుండి విడుదల

అమియా చిత్రా వారి

* డివెక్టివ్ *

తా॥ ప్రదీప్‌కుమార్, మాలాసిన్హా, కె. ఎన్. సింగ్,

రాయల్ లిబర్టి మనోహర్

హైదరాబాదు హైదరాబాదు సికిందరాబాదు

(Trupix) శ్రీరామ్‌పిక్చర్స్ విడుదల.



ఇప్పుడు నిర్మించండి! కావలసినంత ACC సిమెంటు

ఆంధ్ర ప్రదేశ్‌యందలి స్టాకిస్టులవద్ద క్రంటోల్ ధరలకే దొరుకుచున్నది

మీకు కావలసినంత సిమెంటును దిగువ నుదహరింపబడిన హైదరాబాద్, సికింద్రాబాద్‌లందున్న ఏ. ఏ సి సి స్టాకిస్టుల వద్దనుంచిగాని లేదా ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ, ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, 66-ఎ, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్‌నుంచి గాని మీరు తెప్పించుకోవచ్చును.

ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్

ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

సికింద్రాబాద్-హైదరాబాద్‌లలోగల మా రిజిష్టర్డ్ స్టాకిస్టులు

పీర్ మహమ్మద్ అండ్ కొ., 34, వరోజిని దేవి రోడ్, సికింద్రాబాద్ ఫోన్: 6140 బ్రూక్ బజార్, హైదరాబాద్

హమీద్ అండ్ కొ., పాత బజార్, సికింద్రాబాద్ పిడ్డింగ్ బజార్, హైదరాబాద్, అఫ్జల్ గంజ్, హైదరాబాద్

శ్రీ. వి. శేషగిరి రావ్, గాంధీ నుండి, సికింద్రాబాద్ పిడ్డింగ్ బజార్, హైదరాబాద్

శ్రీ. వి. మురిదేశ్వర్ రావ్, కింగ్స్‌వే, సికింద్రాబాద్ శంకర్ మేన్షన్ అఫ్జల్ గంజ్, హైదరాబాద్ ఫోన్: 6266 అండ్ 7271

శ్రీ. వి. సి. దేవర, 45-వి ఓల్డ్ ల్యాన్సర్ లైన్స్, సికింద్రాబాద్ - ఫోన్: 7375

అండ్ దిన్ బాల్టీ, ప్యేస్ రోడ్, హైదరాబాద్ - ఫోన్: 4612

ది సిమెంట్ ట్రేడింగ్ ఏజన్సీ, 16-1-191 పీర్ బాబా కాంప్, హైదరాబాద్ మార్కెట్ స్ట్రీట్, సికింద్రాబాద్

శ్రీ. వి. ఆర్. లక్ష్మయ్య 3075, హిప్పాంగండి మార్కెట్, సికింద్రాబాద్

ది సిమెంట్ సేల్స్ కార్పొరేషన్, 4-1-913 ఆప్ లింక్ రోడ్, హైదరాబాద్- ఫోన్: 5326

డి. ఇమాజీ అండ్ సన్స్, అఫ్ జల్ గంజ్, హైదరాబాద్ - ఫోన్: 4081 రాజీ గంజ్, సికింద్రాబాద్

శ్రీ. కె. మోహన్ రెడ్డి, ఉర్దూ భవన్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ - ఫోన్: 6844

మీ ముఖ్య సమస్యలనుగురించిన్ని మీకు ఇంకనూ కావలసిన ఇతర సాంకేతిక, సమాచారముల గురించిన్ని ఉచిత సంహాలు పొందుటకు "ది కాన్‌క్రీట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 9, మౌంట్ రోడ్, మద్రాసు వ్రాయండి.

SISTA'S-CMI-288-TEL

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, పబ్లిక్ వర్క్స్ శాఖ

టెండరు నోటీసు - లంప్‌సం కంట్రాక్టు

రిజిస్టరైన పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్ల వద్దనుండియు, ప్రసిద్ధి వహించిన సంస్థలవద్దనుండియు దిగువ పేర్కొన్న పనులకై సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	పని పేరు	కంట్రాక్టు మొత్తం సుమారు	అగ్రిమెంట్ పద్ధతి	బయానా ధనం	పని పూర్తి చేయు కాలపరిమితి
1.	రెండవ ఫ్లోర్‌లో ప్రస్తుతంవున్న భవనాలమీద 50 కుటుంబనివాసగృహాల నిర్మాణం- ద్వితీయదశ-	రూ 3,70,000	లంప్‌సమ్	9,250	12 నెలలు
2.	గ్రౌండ్‌ఫ్లోర్, 1వ ఫ్లోర్‌లలో హాస్టల్ తరహా 50 బాచిలర్స్ క్వార్టర్స్ నిర్మాణము- ద్వితీయ దశ-	2,50,000	"	8,750	12 నెలలు

టెండరు పత్రము వల = సెట్టు 15 రు. 19 = 61

1. టెండర్లు 31-12-1958 తేదివరకు స్వీకరించబడును.
2. 31-12-58 తేదీ సా. 4 గంటలకు దిగువ సంతకంచేసిన అధికారిచే టెండర్లు తెరువబడును.
3. రేట్ల షెడ్యూలు, స్పెసిఫికేషన్లు వగైరాలతోపాటు టెండరు పత్రములు 16-12-58 నుండి 23-12-58 వరకు- యీ రెండు రోజులుకూడా ఆఫీసు పనిచేయు రోజులలో, పనిచేయు వేళలలో విక్రయించబడును ఈ సొమ్ము ముదరా యివ్వబడదు.
4. అగ్రిమెంటు బాండు సంతకంచేసిన తేదియే మార్కవుట్ తేదీగా పరిగణించి, అప్పటినుండి 12 నెలలలోగా పని యావత్తు పూర్తిచేయవలెను.
5. ఆదాయం పన్ను, అమ్మకం పన్నుల క్లియరెన్సు సర్టిఫికెట్లు చూపగల కంట్రాక్టర్ల మాత్రమే యీ పనులకు టెండర్లు వేయవర్లులు.
6. ఈ పని యం. డి. యస్. యస్. అనుసరించి జరుగవలెను.

సం. కె. రామస్వామి,

సూ॥ ఇం. పి. డబ్ల్యు. డి. హౌస్ కీపింగ్ స్కూల్, హైదరాబాద్.

సుగమ సంగీతానికి గూడా ఆడిషన్ బోర్డులు

ఏర్పరచ బడగలవని కేంద్ర బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి వెల్లడి

లక్నో, డిసెం 8

శాస్త్రీయ సంగీతానికి వలెనే సుగమ సంగీతానికి గూడా ఆడిషన్ బోర్డు ఏర్పరచబడగలదని కేంద్ర సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖా మంత్రి డాక్టర్ బి. వి. కేస్కార్ తెలిపారు.

లక్నో అలహాబాద్‌లలోని ఆలిండియా రేడియో కేంద్రాల కార్యక్రమాల సలహాకమిటీ సమావేశంలో మాట్లాడుతూ కేస్కార్ ఈ అంశాన్ని వెల్లడించారు. ఆలిండియా రేడియో డైరెక్టర్ జనరల్ జె.సి. మాథూర్ గూడా ఈ సమావేశానికి హాజరయినారు.

శ్రీ మాథూర్ దేశంలో జానపద గేయాల సేకరణకు ఆలిండియా రేడియో సమధికంగా కృషిచేయగలదని ఈ సమావేశంలో సూచించారు.

ఆలిండియా రేడియో యొక్క వివిధ కేంద్రాలు ప్రోగ్రాముల ఎక్కువగా ఎక్స్‌ఛేంజి చేసుకోవాలన్నారు వీరు.

—...

కుటుంబ నియంత్రణ బోర్డుల ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెం 8

జమ్ము, కాశ్మీర్ రాష్ట్రంలో మినహా మిగిలిన అన్ని రాష్ట్రాలలో కుటుంబ నియంత్రణబోర్డులు ఏర్పాటు చేయబడినట్లు తెలుస్తున్నది.

ఆంధ్ర ప్రదేశ్ బొంబాయి కేరళ, మద్రాసు, మైసూరు, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు పూర్తి శాశ్వత కుటుంబ నియంత్రణ ఆఫీసర్లను నియమించినవి.

సెప్టెంబర్ 1958 వరకూ మొత్తం రు- 18 లక్షలవరకూ కుటుంబ నియంత్రణ కార్యక్రమంక్రింద ఖర్చయింది.

స్వాతంత్ర్య పరిరక్షణ బాధ్యత

యువకులు దేశసేవకు సంసిద్ధం కావాలని శ్రీ ప్రకాశ

బొంబాయి, డిసెం 6

బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ నిన్న స్కౌట్స్ మరియు గైడ్స్‌బాలోత్సవాల్ని ప్రారంభిస్తూ భారతదేశ స్వాతంత్ర్య పరిరక్షణకుగాను దేశసేవలో నిమగ్నం కావడానికి సంసిద్ధం కావాలని యువకులకు విజ్ఞప్తిచేశారు.

నిన్న శ్రీ ప్రకాశ ఎన్-సి-సి బాల బాలికలు 20,000 పెరేడ్ వందనాన్ని స్వీకరించారు. స్వాతంత్ర్యానంతరం దేశరక్షణ బాధ్యత సైనికులపై వేగాక పౌరులందరిపై వా పడిందనీ, అత్యవసర పరిస్థితిలో ఆదుకోడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలనీ విజ్ఞప్తి చేశారు.

....—

సైఫాబాద్ సైన్సు కళాశాల తెలుగు సారస్వత సమితి

హైదరాబాద్, డిసెం 8

ఈ కళాశాల తెలుగు సారస్వత సమితి ఆధ్వర్యమున గత శుక్రవారము సాయంత్రము 4 గం. లకు శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి అధ్యక్షతన కవి సమ్మేళనము జరిగినది. శ్రీ మురయ తమ కావ్యములోని కొన్ని పద్యములను చదివి వినిపించారు. తరువాత శ్రీ జి. మోహన్ రావు, అవుర పల్లి మురళీధరరావు, బి గోవర్ధన్ రెడ్డి, వి. వరదాచార్యులు, ఇ. వెంకటేశ్వరరావు, యం. రఘురామాచార్యులు, యన్. రాజగోపాల్, యస్. నారాయణరావు మరియు రామేశ్వర్ మొదలగు విద్యార్థి కవులు గేయములుపద్యములు గానము చేసినారు.

తదుపరి శ్రీ వేటూరి ఆనంద మూర్తి, శ్రీ దివాకర్ల వెంకటావధానిగారలు కావ్యగానముచేసి సభను జయప్రద మొనర్చిరి.

సమితి కార్యదర్శి యస్. రఘురామరావు కృతజ్ఞతాభి వందనలతో కార్యక్రమం ముగిసినది.

బూర్జ్‌లయిన్ (న్యూయార్క్) లోని ప్రాట్ ఇన్‌స్టిట్యూట్ శాలూకు పారిశ్రామిక రూపకల్పనా విభాగంలో ప్రతిరోజూ ఉపయోగించుకొనేటందుకు తగిన కుర్చీలు మొదలగువాటిని రూపొందిస్తున్న విద్యార్థి వాటిని వాడుకొనే వారికి అవి సుఖం కలిగించాలని విద్యార్థులు శ్రద్ధవహిస్తారు.

ఇటీవలి ప్రాజక్టుల క్రిందగల భూములన్నిటిపై ఒకే విధమైన నీటిపన్ను

--అసెంబ్లీలో మంత్రి వివరణ

హైదరాబాదు, డిసెం

తుంగభద్రా దిగువ కాలువతోసహా యిటీవలి ప్రాజెక్టుల క్రింద ఒకే విధమైన నీటి పన్ను రేట్లను విధించాలని ప్రభుత్వం సంకల్పించినట్లు కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు రాష్ట్ర శాసనసభలో రెవిన్యూ మంత్రికి బదులు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి (సో) ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు-

మెరకపంట, పల్లపు పంటలకు ఎకరానికి రు. 10 నుండి రు. 22న్నర వరకూ యీ రేట్లు మారుతూ ఉంటాయని ఆయనన్నారు. ప్రస్తుత రేట్లు ఎకరానికి రు. 4 నుండి 18 వరకూ ఉన్నవన్నారు-

నీటి పారుదల ప్రారంభమైన ఐదో సంవత్సరంనుండి మాత్రమే పైన పేర్కొన్న పూర్తి రేట్లు వసూలు చేయబడుననీ, అంతకుముందు కన్సెషన్ రేట్లలో వసూలు చేయబడుననీ ఆయనన్నారు.

ఇటీవలి ప్రాజక్టులన్నిటికివలె తుంగభద్ర ప్రాజక్టు దిగువకాలువ క్రింద గల తరిభూములలో ఎకరానికి రు. 7న్నర అదనపు పన్నును వసూలు చేయాలనికూడ ప్రభుత్వంనిర్ణయించినదని మంత్రి అన్నారు. ప్రస్తుత పన్నురు. 2-8-0 నుండి రు. 7-14-9 వరకూఉంది.

—

ప్రశ్నలకు జవాబులు ఇవ్వడంలో జాప్యం

తగదని శాసనసభలో స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు

హైదరాబాద్, డిసెం 8

సభ్యులప్రశ్నలకు జవాబు లివ్వడంలో ప్రభుత్వం జాప్యం చేస్తున్నందుకు నేడు రాష్ట్ర శాసనసభలో స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు తన వ్యతిరేకతను తెలియజేశారు. "మనం అడవులలో ఉన్నట్లు కనబడుతున్నది" అని కూడ ఆయన వ్యాఖ్యానించారు. నేడు ప్రశ్నోత్తరాల కాలం ముగిసేసరికి మామూలు 80 ప్రశ్నలలో 20 మాత్రమే పూర్తి కావడంవల్ల స్పీకర్ వ్యాఖ్యానిస్తూ చాల కాలం క్రితం తాము నోటీసు యిచ్చిన అనేక ప్రశ్నలకు జవాబులురావడంలేదని సభ్యులు ఫిర్యాదు చేస్తున్నారన్నారు.

"నిర్ణీత కాలంలో తన ప్రశ్నలకు సమాధానాలు పొందే హక్కు సభ్యునికి ఉంది; ఈ విషయాన్ని గమనించి సభ్యుల హక్కుల పరిరక్షణకు దోహదం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో, శాసనసభా కార్యక్రమంలో ప్రశ్నోత్తరాలు ప్రముఖపాత్ర వహిస్తాయి. ప్రభుత్వ కార్యకలాపాలు వీటిద్వారా ప్రజలకు తెలుస్తాయి" అని స్పీకర్ అన్నారు. త్వరితగతిని సమాధానాలివ్వడానికి ప్రభుత్వం ప్రయత్నించాలనీ, 21 రోజుల గడువులోనే అలా చేయడానికి ఆయాశాఖలు పూనుకోవాలనీ స్పీకర్ సూచించారు.

పారిశ్రామిక న్యాయస్థానం తీర్పులు

అమలుజరుపనిమేనేజిమెంటులపై తగుచర్యలు

హైదరాబాద్, డిసెంబరు 8

ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలిలో నేటి ఉదయం కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్యకు బదులు రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు శ్రీ పి.వి రమణ ప్రశ్నకు జవాబిస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంపారిశ్రామికన్యాయస్థానాల తీర్పుల్ని మేనేజిమెంటులు అమలు జరిపేటట్లు తగు చర్యల్ని గైకొంటున్నట్లు తెలియజేశారు.

న్యాయస్థానాల తీర్పుల్ని యింకా అమలుజరుపని మేనేజిమెంటులుకొన్ని గలవనీ, వాటిపై ప్రభుత్వం చర్య గైకొంటున్నదనీ ఆయనన్నారు.

వ్యవసాయమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రశ్నకు జవాబిస్తూ రైతులకు సకాలంలో రసాయనికఎరువుల్ని సరఫరా చేయడానికి ప్రభుత్వం చర్యల్ని గయికొంటున్నదని అన్నారు భారతప్రభుత్వం యీ విషయంలో అంతగాసహకరించకపోవడంవలన రైతుల అవసరాలన్నిటినీ తీర్చలేక పోతున్నారు. రయితులకు ఋణాల్ని పంచడంలో జాప్యం నియమాలవలన జరుగుతున్నదన్నారు

కమ్యూనికేషన్‌ల మంత్రి శ్రీ మందుముల నర్సింగరావు శ్రీ డి. వి సుబ్బశాస్త్రి ప్రశ్నకు జవాబిస్తూ రంగాపురంవద్ద కృష్ణానదిపై వంతెన నిర్మాణం తుంగభద్రావంతెనతోబాటు త్వరలోనే పూర్తవుతుందన్నారు.

[ఎ. ఎస్. ఎస్.]

భారతదేశంలో జనపనార ఉత్పత్తి

గమనార్హంగా పెరుగుదల

కొత్తఢిల్లీ, డిసెం 8

దేశం స్వాతంత్ర్యాన్ని పొందిన దాదిగా మన దేశంలో ఈసడు పండినంత జనపనార పంట ఎన్నడూ పండలేదు. ఈ సంవత్సరం 5.2 మిలియన్ బేళ్ళ జనపనార పంట చేతికి వచ్చినది. ఇది గత సంవత్సరంకన్నా 4.1 మిలియన్ బేళ్ళు అధికమన్నమాట.

రెండవ ప్రణాళికలో జనపనార ఉత్పత్తిలో సాధించాల్సిన గరిష్ఠ పరిమితి 5.5 మిలియన్ బేళ్ళు, అనగా ఈ పంటకన్నా 3 లక్షల బేళ్ళు మాత్రమే అధికమన్నమాట.

....—

విష ఆహారం తిన్నందువల్ల మృతి

ఇందోర్, డిసెం 8

ఇక్కడి లెక్‌టైల్ మిల్లుకు చెందిన ఒక కార్మికుడు విషం కలసిన ఆహారాన్ని తినడంవల్ల మరణించాడు; మరోముప్పదిమంది ఆస్పత్రిలో చేర్పబడినారు.

గ్రామ వార్తలు

మూసాపేట ప్రభుత్వ మాధ్యమిక పాఠశాల

మూసాపేట, డిసెంబర్ 8

మూసాపేట గ్రామ మాధ్యమిక పాఠశాలవిద్యాసమితిముగ్గురుసభ్యులు 8-12-58 వారు విద్యాశాఖ డైరెక్టర్ గారితో కలసి ప్రస్తుత మాధ్యమిక పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చుటకు ఒక నివేదన సమర్పించిరి. డైరెక్టరుగారు సభ్యుల నివేదనను పరిశీలించుటకు హామీనిచ్చిరి.

ఇంతవరకు మూసాపేటలో ప్రస్తుత మాధ్యమిక పాఠశాల జయ పదముగా నడచుచున్నది విద్యార్థుల సంఖ్య 850 (మూడు వందల ఏబది) ప్రజలు ఇరువది వేల రూపాయలు బడికి చందాగ యిచ్చియున్నారు. కాని ప్రభుత్వము ఎట్టి గ్రాంట్లు యివ్వలేదు. బడికి మంచిభవనములేదు. ఈగ్రామము 40 గ్రామాలకు కేంద్రముగాయున్నది. ఉన్నతపాఠశాల స్థాపించిన, అయిదు, ఆరువందల విద్యార్థులు విద్య నభ్యసింతురు. ఉన్నతాధికారులు ఈ విషయముపై చర్యతీసుకోవలెనని విద్యాసమితి కార్యదర్శి కోరుచున్నారు.

.....

మహబూబ్‌నగర్ జిల్లా ఉపాధ్యాయ మహాసభ

మహబూబునగరు, డిసెంబర్ 8

డిసెంబరు 14 న మహబూబు నగరము జూనియర్ బేసిక్ సెంట్రల్ పైన మరిస్కూలునందు జిల్లా ఉపాధ్యాయ మహాసభ, జిల్లా కార్యనిర్వాహక సభ, జిల్లా కౌన్సిలర్ల సమావేశము మహబూబునగరము జిల్లా ప్రభుత్వోపాధ్యాయ సంఘ శాఖ ఆధ్వర్యమున జరుగును. రెజిస్లేటివ్ కౌన్సిలర్లు శ్రీ కాళోజి నారాయణరావు, శ్రీ కె. మనోహరరావు మరియు రాష్ట్రోపాధ్యాయ సంఘ అధ్యక్షులు శ్రీ వి. వి. రాఘవాచారి యీసమావేశమునందు పాల్గొందురు. ఈసమావేశము ప్రధానముగా జిల్లా ఉపాధ్యాయుల ప్రత్యేక సమస్యలను, స్థితిగతులను గురించి చర్చించును.

—

నర్సాపురం నాటక కళాపరిషత్తు

నర్సాపురం, డిసెం 8

నర్సాపురం ఆఫీసర్సుక్లబ్ సభ్యులు తమ యాజమాన్యమున నాటక కళా పరిషత్తు స్థాపించుటకు తీర్మానించి తెలుగు నాటక ప్రదర్శన పోటీలు జనవరి మూడవవారములో నర్సాపురంలో జరుపుటకు నిర్ణయించారు.

రాష్ట్రంలోని కళాకారులను ప్రోత్సహించేందుకు పోటీలలో గెలుపొందిన వారికి 4000 రూపాయలు విలువగల బహుమతులు ఇవ్వాలని కూడా నిర్ణయించారు. పోటీలు నిర్వహించుటకు ఉదిగువ సభ్యులతో ఉపసంఘం ఏర్పాటయింది.

అధ్యక్షులు: ఎస్-కె-సింగ్ [సబ్ కలెక్టరు], కార్యదర్శి: డా-సి-సుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శులు: జి-కృష్ణమూర్తి, ఐ-పాండు రంగారావు, మరి పదిమంది సభ్యులు.

పోటీ దరఖాస్తులకు గడువు దినముగా డిసెంబరు 15వ తేదీ నిర్ణయించబడింది. [ఎ-వి-]

ఖుష్కిధారాకై ఊటూరు రైతుల అభ్యర్థన

ఊటూరు, డిసెం 8

హుజూరాబాద్ తాలూకా తాడుకల్ నివాసులో గల తమ 72 ఎకరాల తరిభూమి 10 ఎకరాల ఖుష్కి భూమిని గత మూడు సంవత్సరాలుగా తరిక్రింద సేద్యం చేసుకొంటున్నామని వారికిఖుష్కి ధారామాత్రమే కట్టడం అర్హం కావున ఈవిషయమై త్వరగా తేల్చాలని ఊటూరు గ్రామరైతుల ప్రతినిధి ఎమ్ రంగారెడ్డిగారు కరీంనగరం జిల్లాకలక్టర్‌కు ఒక అర్జీ పెట్టుకున్నారు.

జ్యోతిర్వేద సంసత్ పంచమ సమావేశము

సికింద్రాబాద్, డిసెంబరు 8

ఆదివారం లాలాగుడేలో మున్నాలాల్ సంస్కృత కళాశాలయందు జ్యోతిర్వేద సంసత్ పంచమ సమావేశం శ్రీ చిపుకుల అప్పయ్యశాస్త్రి ఆధ్వర్యమున నిన్న జరిగింది. శ్రీ పరాయితం కృష్ణమూర్తిశాస్త్రి తమ ప్రారంభోపన్యాసములో భారత ప్రభుత్వము ప్రచురించుచున్న జాతీయ పంచాంగముకుగూర్చాయి అందలి విశేషములను, దాని విశిష్టతను గూర్చియు విశదపరచిరి.

శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి సంసదధ్యక్షులు శ్రీమాన్ రామానుజ స్వామి కూడా ప్రసంగించారు.

శ్రీ తెగర్లపూడి అమరనాథశాస్త్రి కొన్ని శంకలకు సమాధానము చెప్పుట ఈ సంస్థ బాధ్యత అయిఉన్నదనీ రాబోయే సమావేశములో ఉభయ మత సిద్ధాంతులూ ఈ విషయమును చర్చించి నిర్ణయించగలరని అభిస్తున్నామని తమఅభిప్రాయమును తెలిబుచ్చిరి.

12-12-58 శుక్రవారమునుండి గొప్ప విడుదల

జెమినీవారి

బాలనాగమ్మ

నటవర్గము:- కాంచనమాల, పుష్పవల్లి, కమలాకోట్నీస్, డా: గోవిందరాజులు, సుబ్బారావు.

మినర్వా - సికింద్రాబాద్.

(Cima)

డిశంబర్ 18 గురువారం నుండి గొప్ప విడుదల

వేలాది ప్రజల నాకర్షించు అసమాన చిత్రము వెండితెర నలంకరించుచున్నది.

CcilB de Mills'

"THE TENCOMMAND MENTS"

ది టెన్ కమాండ్‌మెంట్స్

పంచరంగుల చిత్రము (In Vistavision)

PLAZA - ప్లాజా

Secunderbad, సికింద్రాబాద్.

డిశంబర్ 11 నుండి అడ్వాన్సు బుకింగ్.

కోలవెన్ను పరబ్రహ్మతీర్థుల స్మారక సభ

తెనాలి, డిసెం 8

శ్రీకోలవెన్ను పరబ్రహ్మతీర్థులవారు నవంబరు 21న పరమపదించారు. సమాజమునకు సారస్వతమునకు సంస్కృతపాఠశాలకు ఆయన చేసిన సేవలను ప్రశంసిస్తూ యీనెల 2వ తేదీన సంస్కృత పాఠశాలా భవనమున స్మారకసభ జరిగినది. శ్రీ గోగినేని రంగనాయకులు అధ్యక్షత వహించిరి. సంస్కృత భాష జర్మనీ మొదలగు దేశములలో మిక్కిలిగా అభ్యసిస్తున్నారనీ పాశ్చాత్యులు దానిపొడల విశేష గౌరవాదరములను చూపుతున్నారనీ సంస్కృత భాషాభివృద్ధికి తన సర్వస్వమును దానము చేసిన శ్రీ యలవర్తి ఆంజనేయశాస్త్రి ఈ పాఠశాలకు ముప్పది సంవత్సరముల నుండి కార్యదర్శిగా పనిచేసిన శ్రీ తీర్థులవారి కృషి ఆదర్శమనీ చెప్పి ఈ పాఠశాలను ఓరియంటల్ స్కూలుగా వృద్ధిచేయుటకు మనమందరము పూనుకొనవలయునని చెప్పారు. శ్రీ రాచకుళ్ళ వెంకయ్య తీర్థులవారి జీవిత సంగ్రహమునుగూర్చి చెప్పుచు గాంధీ ఆదర్శముల కోసం, శిల్పకళాదర్శముల కోసము వారెట్టిత్యాగంచేసిరో వివరించారు. శ్రీ చర్ల గణపతి శాస్త్రి శాస్త్రీయ జీవిత విశేషమును, విలువను నిర్మూపించి అట్టి విశేషములు తీర్థుల వారి త్యాగమయ జీవితములో నగవడుచున్నవన్నారు. శ్రీ కొండూరి వీరరాఘవాచార్యులుతీర్థులవారువ్రాసిన శ్రీజగద్భిన్న గ్రంథములోని తాత్విక సారస్వత విశేషములను వివరించారు. శ్రీ వడ్లమూడి కోటయ్య తీర్థులవారి జీవిత చరిత్రను సంగ్రహముగానైనను వ్రాసి ప్రకటించుట సమాజ క్షేమమున కవసరమన్నారు. శ్రీ పతకమూరి సుబ్రహ్మణ్యము, శ్రీ పామర్తి నాగభూషణశర్మ తీర్థులవారితో తమకుగల పరిచయ విశేషములను గూర్చి తెలిపారు. హిరికుటుంబమునకు సానుభూతి తెలుపుచు, వారియాత్మకు శాంతిని గోరుచు పాలకవర్గమువారి వందనములతో సభ ముగిసెను. (స్వ-వి)

...—

కెయిరోలో "మదర్ ఇండియా" ప్రత్యేక ప్రదర్శనం

కెయిరో, డిసెంబరు 8

సంయుక్త అంబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ గమాల్ అబ్దెల్ నాజర్ భారతీయ చలనచిత్రం "మదర్ ఇండియా" ప్రత్యేక ప్రదర్శనాన్ని 4వ తేదీ రాత్రి భారత రాయబారి కార్యాలయం ఆహ్వానంపై చూచారు. భారత రాయబారి శ్రీ ఆర్. కె. నెహ్రూ, ఆయన సతి. రాయబారి కార్యాలయంలోని యితరఉద్యోగులు శ్రీనాజర్‌కు స్వాగతం చెప్పారు. ఇద్దరు ఉపాధ్యక్షులు, మంత్రిమండలి సభ్యులు, కెయిరోలోని అందరు దౌత్యప్రతినిధులు హాజరయినవారిలో ముఖ్యులు.

(మొదటి పేజీ తరువాయి)

నలు జరుగకుండా మరో కామన్వెల్తు దేశం అధ్యక్షతన ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధులతో జుడిషియల్ అధికారుల గల స్థాయీసంఘం ఏర్పాటు చేయాలని శ్రీమాన వేంద్ర పా [కాం] సూచించారు. ఆచార్య కృపలానీ సరిహద్దు సంఘటనలు చాల చిన్న విషయాలన్న ప్రధాని నెహ్రూ దృక్పథాన్ని సమర్థించారు. అలా చూడరాదని శ్రీ ప్రతాపసింగ్ సందేక్ [గణతంత్ర పరిషత్తు], జయపాల్ సింగ్ [జార్ఖండ్ పార్టీ] కోరారు.

మహాగుజరాత్ జనసంఘం

రాజకోట్, డిసెంబరు 8

మహాగుజరాత్ జనసంఘ అధ్యక్షుడుగా డాక్టర్ మోహన్‌భాయ్ డిఖిత్ [సూరత్] ఎన్నికయినారు- ఉపాధ్యక్షుడుగా హరిసింహజీ గోహిల్ సుమన్‌భా పారిఖ్ ఎన్నికయినారు.

సెంట్రల్ రైల్వే

రైల్వే డాక్యుమెంట్ల అదృశ్యము

ఈ క్రింద పేర్కొనబడిన డాక్యుమెంట్లు ఆయా స్టేషన్లలో కనుపడనట్లు, లేకపోయినట్లు తెలియజేయబడినది. కావున ప్రజలు వాటిని దుర్వినియోగపరచరాదని హెచ్చరించబడుచున్నారు.

[1] కర్జత్- లోకల్ టుపే పార్సిల్ వేబిల్ బుక్ నెం 6706, నుంచి ఫోలియో నెం. 99&100ల యొక్క అన్ని ఫాయిల్స్. [2] ఝూన్సి - లోకల్ 'టుపే' పార్సిల్ వేబిల్ బుక్ నెం- 9015 నుంచి ఫోలియో నెం. లు 97 నుంచి 100వరకు అన్ని ఫాయిల్స్, బుక్ నెం- 9014 నుంచి ఫోలియో నెం- 99 యొక్క ఓవర్ మరియు రిశార్డు ఫాయిల్స్ మరియు ఫోలియో నెం- 100 యొక్క అన్ని ఫాయిల్స్ రైల్వే రసీద్ బుక్ నెం- 1066 నుంచి ఫోలియో నెం-100 యొక్క ఫాయిల్స్ నెం- 2 మరియు 3 లు; బుక్ నెం. 1028 నుంచి ఫోలియో నెం- 100 యొక్క ఫాయిల్ నెం-3; బుక్ నెం- 3281 నుంచి ఫోలియోనెం-6 యొక్క ఫాయిల్ నెం- 4; ఫోలియో నెం. 7 యొక్క ఫాయిల్ నెం. 2, ఫోలియోనెం-13 మరియు 14ల యొక్క ఫాయిల్ నెం. 1. [3] ఢిల్లీ రైల్వే రైల్వే రసీదు బుక్ నెం- 6784 నుంచి ఫోలియో నెం- 1 మరియు 2ల నుంచి అన్ని ఫాయిల్స్, బుక్ నెం- 6726 నుంచి ఫోలియో నెం- 100 నెం- 1 మరియు 2 ల ఫాయిల్స్ [4] వాడీబందర్ మనీ రసీట్ బుక్ నెం-1420/1/100నుంచి మనీరసీట్ నెం-142 /98 యొక్క డూప్లికేటు పోర్షన్ [విభాగము]; రైల్వే రసీదుబుక్ నెం-లు 00801 నుంచి 00900 వరకుగల ఆర్-ఆర్. నెం-00876 యొక్క రసీటు పోర్షన్; బుక్ నెం-లు 415001 నుంచి 415100 వరకుగల ఆర్-ఆర్. నెం-415001 యొక్క రసీటు పోర్షన్; బుక్ నెం- G C 8741/1 నుంచి 8741/50 వరకుగల బుక్ నుంచి ఫోలియో నెం- 8741/21 యొక్క అన్ని ఫాయిల్స్ [5] బోంబే వి- టి. ఫ్రీసర్వీస్ వేబిల్ బుక్ నెం- 6 20 నుంచి ఫోలియో నెం-100 యొక్క గార్డుఫాయిల్; బెడ్డింగ్ సెటి టికెటు బుక్ నెం-25 నుంచి ఫోలియో నెం- 100 యొక్క కండక్టు గార్డు/ T T E ఫాయిల్. [6] మథేరాన్-ఫ్రీసర్వీస్ వేబిల్ బుక్ నెం- 5900 నుంచి నెం- 1 రెండు ఫాయిల్సు న్నూ- [7] రేరోడ్- మెడికల్ అధారిటీ బుక్ నెం- 8711 నుంచి ఫోలియో నెం - 50. [8] చింద్వాడ్-మనీ రసీటుబుక్ నెం- 7248 నుంచి ఫోలియో నెం- లు 91 నుంచి 100 వరకుగల అన్ని ఫాయిల్స్. [9] దెహూరోడ్-లోకల్ పెయిడ్ పార్సిల్ వేబిల్ బుక్ నెం- 9078 నుంచి ఫోలియో నెం- 97 యొక్క కార్డు ఫాయిల్, ఫోలియో నెం. 98 యొక్క గార్డు రసీటు ఫాయిల్స్; బుక్ నెం- 9076నుంచి ఫోలియో నెం- 86 యొక్క గార్డు మరియు రసీటు ఫాయిల్స్, ఫోలియో నెం- 87 యొక్క కార్డు ఫాయిల్; బుక్ నెం- 9074 నుంచి ఫోలియో నెం- 8 యొక్క గార్డు మరియు రసీటు ఫాయిల్స్, ఫోలియో నెం. 7 యొక్క రసీటు మరియు గార్డు ఫాయిల్స్; బుక్ నెం- 9075నుంచి ఫోలియో నెం- 6 యొక్క గార్డు మరియు రసీటు ఫాయిల్స్ మరియు ఫోలియో నెం-7 యొక్క కార్డుఫాయిల్స్ [10] పుల్ గాన్-లోకల్ 'టుపే' పార్సిల్ వేబిల్ బుక్ నెం-లు 2898 నుంచి 2895 వరకు పూర్తి పుస్తకము. [11] బర్‌గర్తు- మనీ రసీటు బుక్ నెం-1576 పూర్తి పుస్తకము- [12] దామోహ్- లోకల్ లగ్గేజి టికెటు బుక్ నెం- 6560నుంచి ఫోలియో నెం. 12 మరియు 88 ల యొక్క అన్ని ఫాయిల్స్- [13] ఇగాటుపురి- మనీరసీటు బుక్ నెం-8218 నుంచి ఫోలియో నెం- 99 మరియు 100ల యొక్క అన్ని ఫాయిల్స్.

10 వ సంయుక్త వారము.

చంద్రా ఫిల్మ్స్

"సోల్వా సాల్"

(ప్రయోజనులకు మాత్రమే)

అశోక్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

హేమలీలా పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

అనుపమ వారి

అత్తా ఒకింటి కోడలే!

తారలు: జగ్గయ్య, రమణారెడ్డి, రమణమూర్తి, పెరుమాళ్ళు, కుటుంబరావు, గిరిజ, సీత, సూర్యకాంతం.

రాహత్ మహల్ ముషీరాబాద్.

(Cima) పూర్ణా రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

విజయ ప్రొడక్షన్స్

* మాయాబజార్ *

[తెలుగు]

తా॥ సావిత్రి, ఎన్.టి. రామారావు, నాగేశ్వరరావు, గుమ్మడి, ఎస్. వి. రంగారావు, రేలంగి, సంధ్య, సూర్యకాంతం, రమణారెడ్డి, మరియు ఆర్. నాగేశ్వరరావు.

సాగర్ హైదరాబాద్.

విజయ విడుదల.

(Trupix)

14 వ మహత్తర సంయుక్త వారము

భార్య, భర్త, వారి పసిబాలుని యొక్క విచిత్రమైన గాథ.

అనుపమాచిత్రి వారి "తలాఖ్"

తారాగణం:- రాజేంద్రకుమార్, కామినీకాదమ్, రాధాకృష్ణన్, బాలనటుడు : అశ్విని.

దర్శకుడు:మహేష్‌కౌశల్. సంగీతం: సి. రామ్‌చంద్ర

ప్యాలెస్ హైదరాబాద్. అజంతా సికింద్రాబాద్.

Trupix ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

Edited dPrinted and Published by N.Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd the Golkonda Press Hyderabad (A.P.)